# మన తొలివెలుగు

తెలుగు దినపత్రిక

RNI· TGBIL/26/A2289

www.manatolivelugu.in

CEO & Chief Editor : Vanga Nagaraj Reddy (Raju)

హైదరాబాద్ | శనివారం 3 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 120 | పేజీలు : 8 | వెల : 2/-


## విద్యుత్ వాహన విక్రయాల్లో మహీంద్రా కీలక మైలురాయి.. అమ్మకాలు లక్ష దాటేశాయ్!

ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో మహీంద్రా అండ్ మహీంద్రా కీలక మైలురాయిని అందుకుంది. కంపెనీ బోర్న్ ఎలక్ట్రిక్ (బీఈ) శ్రేణి ఎస్‌యూవీల అమ్మకాలు లక్ష యూనిట్లు దాటాయి. కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ఈ విషయాన్ని 'ఎక్స్'లో వెల్లడించారు. మొదటి ఈవీ ఎస్‌యూవీలైన బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ బుకింగ్స్‌ను 2025 ఫిబ్రవరిలో ప్రారంభించిన తర్వాత రెండేళ్లు కూడా పూర్తికాకముందే ఈ స్థాయికి చేరడం విశేషం. బుకింగ్స్ తొలిరోజే మహీంద్రాకు 30,179 రిజర్వేషన్లు వచ్చాయి. వీటిన్నంటి ఎక్స్‌షోరూమ్ విలువ రూ.8,472 కోట్లుగా ఉంది. ఇందులో ఎక్స్ఈవీ 9ఈ వాటా 56 శాతం. అలాగే 73 శాతం మంది కస్టమర్లు టాప్ వేరియంట్ ప్యాక్ త్రీని ఎంచుకున్నారు. 2025 మార్చి 20న కస్టమర్ డెలివరీలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 9 నాటికి 3,000కుపైగా వాహనాలను అందించారు. నవంబర్ 2025 నాటికి బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ ఎస్‌యూవీలు 30 వేలకుపైగా భారత రోడ్లపైకి వచ్చాయి. అదే సమయంలో మరింత అందుబాటు ధరలో ఎక్స్ఈవీ 9ఎస్‌ను తీసుకొచ్చారు. దీని డెలివరీలు 2026 జనవరిలో ప్రారంభమయ్యాయి.

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు



- మండే ఎండల వేళ ఐఎండి గుడ్‌న్యూస్
- కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు
- అక్టోబర్ 4- 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం
- తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు
- ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా

# సెంట్రల్ కిచెన్లు



- ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ సీఎం సమక్షంలో ఒప్పందం
- దీనిలో భారంగా రూ. 9 కోట్ల విరాళాన్ని అందజేశాయి.
- కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం
- క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్లను డిసెంబరు 9న ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నవంబర్ 30 నాటికి కిచెన్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు సీఎం సమక్షంలో ఒప్పందం చేసుకున్నాయి. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లో కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ నాగర్‌కర్నూల్‌లో కిచెన్ కోసం రూ.5.17 కోట్ల చెక్కు ఇచ్చింది. వికారాబాద్‌లో సెంట్రలైజ్డ్ కిచెన్ కోసం చైన్ ల్యాబ్స్ - మిగతా3లో

### వివక్ష లేని సమాజ నిర్మాణమే

# ప్రభుత్వ లక్ష్యం

- గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి
- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు



హైదరాబాద్

గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా - మిగతా3లో



## జాతిపితకు ఘన నివాళి

- మహాత్మా గాంధీకి ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి
- రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ
- నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా
- విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళు లర్పించిన ప్రధాని, ప్రముఖులు

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

- కాంగ్రెస్ జనతా పార్టీ డిమాండ్
- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన
- ముంబయి శివాజీ పార్క్ కేంద్రంగా కాంగ్రెస్ జనతా పార్టీ నిరసనలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- సీజేపీకి వ్యతిరేకంగా ముంబైలోనే జెన్ నెక్ట్స్ ముంబై బృందం కూడా ఆందోళనలు



### ప్రజా పాలనకు గాంధీజీ

# ఆశయాలే కీలకం

- మహాత్ముడికి గవర్నర్, సీఎం నివాళులు
- గాంధీ మహాత్ముడి జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బాపూఘాట్‌లో ఆయన సమాధికి గవర్నర్, సీఎం నివాళులు
- గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు
- సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులు
- గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్

గాంధీ మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద ఆయన సమాధికి గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. వారితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా బాపూజీకి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం అహింసనే ఆయుధంగా మలచి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ మానవాళికి సత్యం, శాంతి, మానవత్వం నేర్పిన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్ర ప్రదర్శనను గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. అనంతరం డిజిటల్ మ్యూజియాన్ని గవర్నర్‌తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్? గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో - మిగతా3లో



## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- 'సర్'లో తొలగించిన అర్హులను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు
- దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనలు
- దీంతో కీలక ప్రకటన చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- సర్ ప్రక్రియలో తొలగించిన అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ

### నామమాత్రంగానే

# స్పందన

- కొత్త ఓటర్ల నమోదుకు 4.43 లక్షల దరఖాస్తులే
- సమయం దగ్గర పడుతున్నా పట్టింపు కరవు
- రాష్ట్రంలో సర్ ప్రక్రియలో భాగంగా మొత్తం 73.39 లక్షల ఓట్లను తొలగించారు
- వీరంతా ఫారం-6 ద్వారా పెద్ద మొత్తంలో రిజిస్టర్ చేసుకుంటారని అధికారులు భావించినా ఇప్పటికీ 4.43 లక్షల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.



హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో ఫిర్యాదులు, అభ్యంతరాలకు గడువు దగ్గర పడుతున్నా ప్రజల నుంచి స్పందన నామమాత్రంగానే కనిపిస్తోంది. వీటిలో ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6కు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని రాష్ట్ర ఎన్నికల అధికారులు అంచనాలు వేసినా, అవన్నీ తారుమారయ్యాయి. తెలంగాణలో సర్ సర్వేలో - మిగతా3లో

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే



మహారాష్ట్ర రాజధాని ముంబయిలో శుక్రవారం కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన జరిగింది. సర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న సీజేపీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే అభిజిత్ దీప్కే నేతృత్వంలోని సీజేపీ పిలుపు మేరకు ముంబయి శివాజీ పార్క్‌లో నిరసనకు వేలాది మంది యువకులు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు తరలివచ్చారు. ఈ ఆందోళనలో గాంధీ కుటుంబానికి చెందిన తుషార్ గాంధీ, ప్రముఖ బాలీవుడ్ నటులు షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా, సంగీత దర్శకుడు విశాల్ దద్లానీ కూడా పాల్గొని మద్దతు తెలిపారు. రాజకీయ పార్టీలు శివసేన, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన పార్టీలు కూడా నిరసనకు తమ మద్దతు ప్రకటించాయి. నిరసనకారుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీజేపీ నాయకుడు అభిజిత్ దీప్కే, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అసమర్థంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు జరిగిన 2 నెలల వ్యవధిలోనే మరోసారి తాము నిరసన చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. మరోవైపు సీఈసీ తప్పక రాజీనామా చేయాల్సిందేనని, నేర విచారణ ఎదుర్కోవాల్సిందేనని దాదర్‌లో జరిగిన నిరసనలో సీజేపీ నాయకుడు అజింక్యా శిందే డిమాండ్ చేశారు. ఇంకా దిల్లీ పోలీసులు మళ్లీ క్రూరంగా ప్రవర్తించారని, మారండి లేకపోతే తామే మారుస్తామని సీజేపీ నాయకుడు సౌరవ్ దాస్ హెచ్చరించారు. అంతకుముందు అక్టోబర్ 2న శివాజీ పార్క్‌లో మధ్యాహ్నం 4 గంటలకు నిరసన చేపడతామని సీజేపీ ముందుగానే హెచ్చరించింది. పోలీసుల నుంచి అనుమతి లభించకపోయినప్పటికీ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చింది. నిరసన నేపథ్యంలో శివాజీ పార్క్ పరిసరాల్లో భారీగా పోలీసులు, భద్రతా సిబ్బందిని మోహరించారు. సమీపంలోని దాదర్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలోనే యువత శివాజీ పార్క్ వద్ద నిరసన ప్రాంతానికి చేరుకుంది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ త్రివర్ణ పతాకాలతో పాటు వివిధ ప్లకార్డులను ప్రదర్శించారు.

**సర్‌పై సీజేపీ ఆరోపణలు**

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. 2025 ఓటర్ల జాబితాను మార్చకుండా నిలిపివేయాలని కోరుతోంది. ఇటీవల ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి- సర్ ప్రక్రియు సంబంధించి కొన్ని నిర్ణయాలు, ఉత్తర్వులపై 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఈ నివేదికల ఆధారంగానే పలు ప్రతిపక్ష పార్టీలతో పాటుగా సీజేపీ కూడా సీఈసీ రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తోంది. అయితే మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణల్ని ఖండించింది. సర్ ప్రక్రియ సహా ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలన్నీ ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ ఏకగ్రీవంగానే తీసుకున్నవని స్పష్టం చేసింది.

సీజేపీ చేపట్టిన నిరసనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఎన్నికల సంఘం కమిషనర్లు ఇప్పటికే అన్ని అనుమానాలకు వివరణ ఇచ్చారని, ప్రతిపక్షాలు నకిలీ కథనాలు వ్యాప్తి చేస్తున్నాయని, దీనిని ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. మరోవైపు మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నేత ఆశిష్ షెలార్ కూడా సీజేపీ నిరసలపై తీవ్ర స్థాయిలో విరు చుకుపడ్డారు. ఈ ఆందోళనలను రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. సర్ ప్రక్రియపై ఏమైనా అభ్యంత రాలు ఉన్న ట్లయితే న్యాయపరంగా, రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోవాలని, వీధుల్లోకి వచ్చి అరాచకం సృష్టించడం సరికాదన్నారు.

**జెన్ నెక్స్ట్ ముంబయి కౌంటర్ ప్రొటెస్ట్**

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలకు వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ట్ ముంబయి' పేరిట ఓ వర్గం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టింది. సీజేపీ నాయకులు రాజ్యాంగాన్ని దిగజార్చేలా మాట్లాడుతున్నారని, రాజ్యాంగ పరిరక్షణ కోసమే తాము ఇక్కడ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు సదరు బృందం ప్రతినిధులు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే పోలీసులు పరిస్థితుల్ని నిశితంగా పరిశీలిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు



వర్షాకాలంలో కూడా సమ్మర్‌లా ఎండలు మండుతుండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీపి కబురు అందించింది! నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ఉత్తర భారతంలో కొనసాగుతున్నా, దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం వర్షాలు కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపింది. కేరళ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వరకు పలు ప్రాంతాల్లో అక్టోబర్ 7 వరకు వానలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా కేరళ, మాహే ప్రాంతాల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, అక్టోబర్ 4 నుంచి 6 మధ్య కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేసింది.

**తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలు**

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్ర, రాయలసీమలో అక్టోబర్ 2 నుంచి వర్షాలతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. ఆ పరిస్థితి అక్టోబర్ 5 వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. తెలంగాణలోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలపై ఏర్పడుతున్న వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాబోయే రోజుల్లో వర్షాల విషయంలో మార్పులు కనిపించొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

**తమిళనాడులో గాలుల వేగం**

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న కేరళ, లక్షద్వీప్, తమిళనాడు ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తమిళనాడుతో పాటు కోస్తాంధ్ర, రాయలసీమలోనూ వాతావరణం మారే అవకాశం ఉంది. వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ పరిస్థితులను గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.

**కర్ణాటకలోనూ వానలు**

కోస్తా కర్ణాటకలో అక్టోబర్ 2న విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటకలో అక్టోబర్ 5న అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో బెంగళూరు సహా దక్షిణ కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో వాతావరణం మారొచ్చు. మహారాష్ట్రలోని కోంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర ప్రాంతాల్లోనూ అక్టోబర్ 7 వరకు అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉంది.

**ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాలు**

దక్షిణాదితో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాల పరిస్థితి కొనసాగనుంది. అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడొచ్చని ఐఎండీ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్ని చోట్ల భారీ వర్షం పడే అవకాశం ఉంది. ఒడిశా, బంగాల్, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవుల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడొచ్చు. బిహార్, జార్ఖండ్‌లో అక్టోబర్ 5 నుంచి 7 మధ్య అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఛత్తీస్‌గఢ్‌లోనూ అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడే అవకాశం ఉంది.

**ఉత్తరాదిలో రుతుపవనాల వెనక్కి ప్రయాణం**

అదే సమయంలో ఉత్తర భారతంలో నైరుతి రుతుపవనాల ఉపసంహరణ కొనసాగుతోంది. పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్?ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాల నుంచి రుతుపవనాలు త్వరలో వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ రుతుపవనాల ప్రభావం తగ్గుతోంది. అలా ఉత్తర భారతంలో వానలు తగ్గి వాతావరణం పొడిగా మారుతున్నా, దక్షిణ భారతంలో మాత్రం అక్టోబర్ మొదటి వారం వరకు వర్షాల ప్రభావం కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులను గమనించాల్సి ఉంటుంది.

# జాతిపితకు ఘన నివాళి

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరిగాయి. దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు గాంధీ, శాస్త్రికి నివాళులర్పించారు. ఉదయం రాజ్‌ఘాట్‌కు చేరుకున్న వారు గాంధీజీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం విజయ్‌ఘాట్‌ను సందర్శించి లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పించారు. రాజ్‌ఘాట్‌లో నిర్వహించిన సర్వధర్మ ప్రార్థనలోనూ ప్రముఖులు పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్ తదితరులు మహాత్మా గాంధీకి పుష్పాంజలి ఘటించారు. దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

**శాంతి, అహింస మరింత అవసరం**

గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 'ఎక్స్' వేదికగా సందేశాన్ని పంచుకున్నారు. మహాత్మా గాంధీ జీవితం, ఆదర్శాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గౌరవం ఉందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో యుద్ధాలు, సంఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో గాంధీ శాంతి, అహింస సందేశానికి మరింత ప్రాధాన్యం ఏర్పడిందని పేర్కొన్నారు. దేశ ప్రజల తరఫున గాంధీకి గౌరవపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు రాష్ట్రపతి తెలిపారు. సహానుభూతి, సమ్మిళిత విధానాలకు ప్రాధాన్యతనిస్తూ 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్యం అందరి సంక్షేమాన్ని కోరుకునే గాంధీ 'సర్వోదయ' స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చెప్పారు. నైతిక ప్రవర్తన, క్రియాశీల భాగస్వామ్యంతో శక్తివంతమైన, అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి నిబద్ధతను పునరుద్ఘాటించాలని పిలుపునిచ్చారు.

**బాపూజీ జీవితం మార్గదర్శకం**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కూడా గాంధీకి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ జీవితం, సందేశం శాంతి, కరుణ, నిస్వార్థం, సేవాభావాలకు శాశ్వత దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గాంధీ ఆశించిన విలువలకు కట్టుబడి, న్యాయబద్ధమైన, సామరస్యపూర్వకమైన, సమ్మిళిత సమాజ నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ గాంధీకి నివాళులర్పిస్తూ 'ఎక్స్'లో సందేశం పంచుకున్నారు. బాపూజీ జీవితం మొత్తం సత్యం, అహింస, కరుణ, సేవలకు మార్గదర్శిగా నిలిచిందన్నారు. ఆయన సందేశాలు ప్రతి యుగంలో మానవాళికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. గాంధీ కాలాతీత సందేశం మనల్ని ఉత్తమ సమాజం, సమైక్య భారత్ వైపు నడిపిస్తూనే ఉండాలని అన్నారు. గాంధీ ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రేరేపించాయని ప్రధాని పేర్కొన్నారు. మానవాళితో పాటు గాంధీ ఆలోచనల ప్రవాహం కొనసాగుతున్నంత కాలం అవి ఎప్పటికీ ప్రాసంగికంగానే ఉంటాయని అన్నారు. గాంధీజీ స్వదేశీ, ఖాదీకి ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేస్తూ అక్టోబర్ 2న కనీసం ఒక ఖాదీ ఉత్పత్తిని కొనుగోలు చేసి 'ఇది స్వదేశీ' అని గర్వంగా చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**శాస్త్రి సేవలను గుర్తుచేసుకున్న ప్రధాని**

లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనకు నివాళులర్పించారు. శాస్త్రి నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మరో వీడియో సందేశంలో శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్, జై కిసాన్' నినాదాన్ని గుర్తుచేశారు. దేశ సైనికులు, రైతులకు ఆయన అందించిన స్ఫూర్తిని ప్రస్తావించారు. వినయపూర్వకమైన వ్యక్తిత్వం కలిగినప్పటికీ శాస్త్రి దృఢమైన నాయకుడని ప్రధాని పేర్కొన్నారు. దేశం పట్ల ఆయనకున్న నిస్వార్థ భక్తి, ప్రధాన మంత్రిగా తన స్వల్ప పదవీకాలంలో దేశానికి సేవలందిం చేందుకు దోహదపడిందన్నారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ విజయ్‌ఘాట్‌కు వెళ్లి శాస్త్రికి నివాళులర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా గాంధీజీకి నివాళులర్పించారు. సత్యం, అహింస, సామరస్యం, న్యాయం అనే గాంధీజీ సూత్రాలపై నిలబడటమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

**దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు**

గాంధీ జయంతిని పురస్కరించుకుని దిల్లీలోని కర్తవ్య భవన్-1 సమీపంలో నిర్వహించిన శ్రమదాన్ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా పాల్గొన్నారు. పరిసరాలను స్వయంగా పరిశుభ్రం చేశారు. గురుగ్రామ్‌లో హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ 'స్వచ్ఛ భారత్ అభియాన్'లో పాల్గొని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలో 'స్వచ్ఛతా హి సేవా'లో భాగంగా 'స్వచ్ఛథాన్ 2026' నిర్వహించారు. ఒడిశాలోని పూరీలో పద్మశ్రీ సుదర్శన్ పట్నాయక్ శాండ్ ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇసుక యానిమేషన్ రూపొందించారు. ఈ కళాకృతిని సిద్ధం చేయడానికి సుమారు 30 నిమిషాలు పట్టిందని విద్యార్థులు తెలిపారు. జైపూర్‌లో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ గాంధీజీ, శాస్త్రికి నివాళులర్పించారు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించారు. ఆయన జయంతిని భారత్‌లో గాంధీ జయంతిగా జరుపుకొంటారు. ఐక్యరాజ్యసమితి ఈ రోజును 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా గుర్తించింది. లాల్‌బహదూర్ శాస్త్రి 1904 అక్టోబర్ 2న ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొఘల్‌సరాయ్‌లో జన్మించారు. 1964 నుంచి 1966 వరకు భారత ప్రధానమంత్రిగా సేవలందించారు.

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

ఎస్ఐఆర్‌పై వివాదం వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితా సవరణ పూర్తైన ప్రాంతాలలో తొలగించిన, విస్మరించిన అర్హులైన కొత్త ఓటర్లను తక్షణమే ఓటరు జాబితాలో చేర్చేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను ఆదేశించింది. దీంతో తాజాగా సర్ ప్రక్రియలో తొలగించిన ఓట్లు మళ్లీ ఓటర్ల జాబితాలో చేరనున్నాయి. అలాగే కొత్తగా 18 ఏళ్లు నిండినవారు తొలిసారి ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం లభించనుంది. ఎస్ఐఆర్ ప్రక్రియపై దేశవ్యాప్త ఆందోళనలు, నిరసనల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం దిగొచ్చింది. చట్ట విరుద్ధంగా ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదులో అవకతవకలు జరిగాయంటూ సర్ ప్రక్రియను యువత, ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడంతో ఈసీ గతంలో తీసుకున్న నిర్ణయాలను ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకుంటోంది. ఇటీవల ఫారం-6 రూల్స్‌లో మార్పులు చేసింది.

## సీఈసీని తొలగించాలంటూ జంతర్ మంతర్ నిరసనలు



కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆప్, యూత్ కాంగ్రెస్, పలు స్టూడెంట్ యూనియన్‌లు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. 'సేవ్ డెమెక్రసీ' పేరుతో చేపట్టిన ఈ ఆందోళనలకు దిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ, యూత్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వెనక్కు తగ్గలేదు. దీనితో జంతర్ మంతర్ వద్దకు చేరుకున్న ఆప్ నేతలు ఆతిశీని, సౌరభ్ భరద్వాజ్‌ను, సుమారు 150 మంది ఆప్?, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగింది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా అక్రమంగా ఓటర్లను పెద్ద ఎత్తున తొలగించారంటూ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జంతర్ మంతర్ వద్ద యూత్ కాంగ్రెస్, ఆప్ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. దీనితో అనుమతి లేకుండా నిరసనలు చేస్తున్నారంటూ దిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్, ఎమ్మెల్యే సంజీవ్ ఝాలను దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు జంతర్ మంతర్ వద్దకు వెళ్లకుండా ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌ను నార్త్ అవెన్యూ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ, తనను, ఝాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆప్ నేత భరద్వాజ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. తమను అరెస్టు చేసినప్పటికీ, ఆందోళనలు కొనసాగించేందుకు, జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని ఆప్ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఆయన కోరారు. తమ నిరసనలకు అనుమతి లేదని పోలీసులు చెప్పారని, అయితే ప్రజాస్వామ్యంలో తన నిరసనలు చేయడానికి అనుమతి అవసరమా అని ఆయన ప్రశ్నించారు. "సుమారు వారం రోజుల క్రితమే తాము జంతర్ మంతర్ వద్ద నిరసనలకు అనుమతి కోరుతూ పోలీసులకు లేఖ ఇచ్చాం. అయినప్పటికీ వారు అనుమతి ఇవ్వలేదు. అందుకే మా ఆందోళనలను వ్యక్తం చేయడానికి, మా ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటున్నాం" అని సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. జంతర్ మంతర్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారని, అందువల్ల ప్రజలు సమీపంలో తెరచి ఉన్న మెట్రో స్టేషన్లలో ప్రయాణించాలని, వీలైతే నిరసన ప్రదేశానికి నడిచి వెళ్లాలని ఆయన కోరారు.

**ఇంటర్నెట్ సేవలు బంద్**

ఆప్, విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు ముందే ప్రకటించిన నేపథ్యంలో, శుక్రవారం పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. దిల్లీలోని రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, జంతర్ మంతర్ సహా 12 స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను మూసివేశారు. అంతేకాదు జంతర్ మంతర్ పరిసరాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేశారు. జనపథ్, పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, బారాఖంబా, సేవ్ తీర్థ్, మండి హౌస్, లోక్ కల్యాణ్ మార్గ్, ఐఎన్ఏ, చావ్రి బజార్, రామకృష్ణ ఆశ్రమ్ మార్గ్, దిల్లీ స్టేషన్లను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు మూసివేస్తున్నట్లు డీఎంఆర్‌సీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. అయితే రాజీవ్‌చౌక్, మండి హౌస్, దిల్లీ, సెంట్రల్ సెక్రటేరియట్ స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం ఉందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆప్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ యూత్ కాంగ్రెస్ జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. అయితే ఈ నిరసనలకు ముందుగా పోలీసులు అనుమతి నిరాకరించారు. సున్నితమైన ప్రదేశాల్లో కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. రాకపోకలను నియంత్రించడానికి, అనధికారిక సమావేశాలను నిరోధించడానికి బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## ప్రపంచానికి భారత ఆధ్యాత్మిక జ్ఞానం పరిష్కారం చూపుతుంది: మోహన్ భగవత్



భారతదేశంలో ధర్మం, దేశం వేర్వేరు కావని, ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానమే పరిష్కారం చూపగలదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన అఖిల భారత విహార్ సేవా గ్రూప్ 14వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా భగవత్ మాట్లాడుతూ, "మన దేశం, ధర్మం పరస్పర భిన్నమైనవి కావు. దేశానికి ధర్మమే ప్రాణాధారం, ధర్మమే దేశాన్ని సుస్థిరపరుస్తుంది. ఈ రెండూ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి" అని స్పష్టం చేశారు. నేడు ప్రపంచం అభివృద్ధి-పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ-కుటుంబ వ్యవస్థ, మత విశ్వాసం-సంఘర్షణ వంటి అనేక వైరుధ్యాలతో సతమతమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రపంచం ప్రస్తుతం అస్తవ్యస్తంగా ఉంది. ఏ ఆనందమూ పరిపూర్ణంగా లభించడం లేదు. ఎక్కడా సమతుల్యత కనిపించడం లేదు, అతివాదం పెచ్చరిల్లుతోంది" అని ఆయన విశ్లేషించారు. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులకు పరిష్కారం కోసం ప్రపంచం భారతదేశం వైపు ఆశగా చూస్తోందని భగవత్ అన్నారు. "ఈ సమస్యల నుంచి గట్టెక్కించే మార్గం భారత్ నుంచే వస్తుందని ప్రపంచ దేశాలకు తెలుసు" అని ఆయన వ్యాఖ్యానించారు. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం భారతాలు, భగవద్గీతతో పాటు జైన ఆగమాలు, త్రిపిటకాలు, గురు గ్రంథ్ సాహిబ్ వంటి అత్యున్నత జ్ఞాన సంపద మన దేశానికి ఉందని గుర్తుచేశారు. ఈ జ్ఞానాన్ని పుణికిపుచ్చుకున్న వారిని, వారి సంప్రదాయాలను కాపాడటం కేవలం ఒక మతపరమైన బాధ్యత మాత్రమే కాదని, అది సమస్త మానవాళికి చేసే సేవ అని కొనియాడారు. "మీరు కేవలం ఒకరి ప్రాణాన్ని కాపాడటం లేదు, మొత్తం మానవజాతి సురక్షిత భవిష్యత్తును రక్షిస్తున్నారు" అని భగవత్ ఉద్ఘాటించారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై నిర్మాణ పనులు

# రహదారులపైనే సగం గడిచిపోతున్న 'లాంగ్ వీకెండ్'!

వారాంతపు రోజులు, వరుస సెలవులు వచ్చినప్పుడు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. వాహనాల రద్దీ పెరగడంతో పాటు హైవేపై బ్లాక్‌స్పాట్లలో అండర్‌పాస్ వంతెనలు, సర్వీసు రోడ్ల నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. యాదాద్రి-భువనగిరి జిల్లా దండుమల్కాపురం పరిధిలో గుంతలుగా మారిన టోల్ రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తగా తారు వేస్తున్నారు. ఇక్కడ రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. శుక్రవారం గాంధీ జయంతి, శని, ఆదివారాలు సెలవు కావడంతో గురువారం సాయంత్రం నుంచే భాగ్యనగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. వాహనాలను సర్వీస్ రోడ్డు మీదుగా పంపించడం, వాహనాలు అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ తరచూ కిలోమీటర్ల పొడవున నిలిచిపోతుంది.



**కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు**

హైదరాబాద్ - విజయవాడ హైవేపై గురువారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వరుసగా మూడు రోజులు సెలవుల నేపథ్యంలో ప్రజలు సొంతూళ్లకు ప్రయాణమవగా, హైవే వెంట రోడ్డు పనులు జరుగుతుండటంతో రద్దీ పెరిగింది. చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్ పేట - కొయ్యలగూడెం మధ్య భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఆ ప్రాంతంలో ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ నెమ్మదిగా ముందుకు కదిలింది.

**ఒకే రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు**

తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నేషనల్ హైవేపై తారు వేసే పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ ప్రయాణించే వాహనాలు హైదరాబాద్ వైపు ప్రయాణించే రోడ్డులోనే మళ్లించారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. ఈ రహదారిపై రోజుకు దాదాపుగా 40 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ వైపు వెళ్లే రహదారిపై నిర్మాణ పనులు జరుగుతుండటంతో అటువైపు వెళ్లే 20 వేల వాహనాలను దారి మళ్లించడంతో రద్దీ ఏర్పడింది.

**వీలైనంత వేగంగా పరిష్కరించాలి**

హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డు పైనే తాత్కాలిక బారికేడ్లను ఏర్పాటు చేసి విజయవాడ వైపునకు కూడా ఎదురెదురుగా వాహనాలను నడిపిస్తున్నారు. ఈ రోడ్డు సరిపోకపోవడంతో తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు గంటన్నరకు పైగా సమయం పడుతోంది. చౌటుప్పల్ పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండడంతో ఇక్కడ సైతం ట్రాఫిక్ రద్దీ కొనసాగుతోంది. నిర్మాణ పనులు వేగవంతం చేసి ట్రాఫిక్ సమస్యను వీలైనంత వేగంగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

## రాష్ట్రంలో ఆటో ఛార్జీలు పెంపు

# కనీస ఛార్జీ రూ.30, ఆపై కిలోమీటర్‌కు రూ.14

తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. సుమారు పన్నేండేళ్ల తర్వాత ఆటోచార్జీలు పెరిగాయి. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30 గా ఉండనుంది. కనీస ఛార్జ్ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 వసూలు చేయనున్నారు. ప్రతి నిమిషానికి ఆటో డిటెన్షన్ ఛార్జీలు 75 పైసలుగా నిర్ణయించారు. అర్హత ఉన్న ప్రతి లగేజీ ప్యాకేజీకి ఛార్జీ 25 పైసల నుంచి 50 పైసలకు పెంచారు. గరిష్ఠ లగేజీ పరిమితి 100 కిలోలుగానే కొనసాగించారు. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతి ఇచ్చారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రవాణా శాఖ ఉత్తర్వులు జారీచేసింది.



అసలేం జరిగిందంటే

ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 23 నుంచి బంద చేయాలని రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత రవాణా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గతంలో వెల్లడించింది. దీంతో ఆగస్టు 22వ తేదీన కార్మికులతో ప్రభుత్వం సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రభుత్వం తరఫున రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?, అధికారులు చర్చల్లో పాల్గొన్నారు. ఆటో కార్మికుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేయనుందనే వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మంత్రి హామీతో బంద్ విరమించిన కార్మికులు, వారి ప్రతిపాదనలను రవాణా శాఖకు పంపారు. దీనిపై ఏర్పాటైన అధికారుల కమిటీ ఛార్జీల పెంపుపై సెప్టెంబర్ నెలలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

**2014 తరువాతే మళ్లీ ఇప్పుడే**

కమిటీ నివేదిక ప్రకారం ఆటో చార్జీలను పెంచుతూ రవాణాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆటో చార్జీల పెంపుపై రవాణాశాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ జీవో విడుదల చేశారు. సవరించిన చార్జీల ప్రకారం... మీటర్ల రీసెట్టింగ్‌కు 3 నెలల గడువు ఇచ్చినట్లు రవాణాశాఖ స్పష్టం చేసింది. పెరిగిన ఇంధనం, వాహన నిర్వహణ, ఇన్సూరెన్స్, ఇతర నిర్వహణ ఖర్చుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు సముచిత ఆదాయం కల్పించడంతో పాటు ప్రయాణికులకు భారం కాకుండా ఛార్జీల సవరణ చేసినట్లు రవాణాశాఖ వెల్లడించింది. 2014 తర్వాత తొలిసారిగా ఆటో ఛార్జీల సవరణ చేశారు. ఆటోవాలాలు, యూనియన్ల విజ్ఞప్తి మేరకు చార్జీల సవరణ చేసినట్లు రవాణాశాఖ ప్రకటించింది.

## మందులపై ఇష్టారీతిన ఎమ్మార్పీ రేట్లు

# కొనలేక రోగులకు తప్పని ఇక్కట్లు

మెడికల్ షాప్ నిర్వాహకులు గరిష్ఠ చిల్లర ధర(ఎమ్మార్పీ)ను అడ్డం పెట్టుకొని మందులను ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతున్నారు. రోగుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని పావలా పైసల కన్నా తక్కువకు దొరికే మందులను కూడా రూపాయిగా ధర ముద్రించి రోగులకు కట్టబెడుతూ వారి క్యాష్? కౌంటర్లు నింపుకుంటున్నారు. ఇటీవల ఈ తరహా ఉదంతాలు రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయి. ఎమ్మార్పీపై నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా విక్రయిస్తూ పేదవాళ్ల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.



**ఇటీవల వెలుగుచూసిన పలు ఘటనలివి**

వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన వృద్ధుడికి క్యాన్సర్ వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం అతన్ని హైదరాబాద్ తీసుకెళ్లారు. రోజువారీ మందుల కోసం నెలకు రూ.27 వేలు ఖర్చు అవుతున్నాయి. ఈ క్రమంలో ఓ మెడికల్ ఏజెన్సీని సంప్రదించగా అవే మందులు రూ.7 వేలకే లభించాయి. అయితే వారికి తెలిసిన ఓ మెడికల్ రిటైలర్ అవే మందులను కేవలం రూ.5 వేలకు కూడా అందించడం గమనార్హం.

వనపర్తి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోగా డాక్టర్ 15 రోజులపాటు మందులు వినియోగించాలని సూచించారు. అదే హాస్పిటల్? ఫార్మసీలో వైద్యుడు సూచించిన మాత్రలకు రూ.5 వేలు అవుతుందని చెప్పారు. కానీ వేరే కంపెనీ తయారు చేసిన అవే మందులు ఓ జెనరిక్ మందుల దుకాణంలో రూ.500కే లభించాయి.

**ఎక్కువ ధరలు ముద్రించి గోల్‌మాల్**

మందుల అమ్మకాలలో అధిక లాభాల కారణంగా ప్రైవేట్ హాస్పిటళ్లు, నర్సింగ్ హోమ్‌లు, పాలిక్లినిక్‌లు చాలా వరకు సొంత ఫార్మసీలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. పలు ఫార్మా కంపెనీలు మందుల ఎమ్మార్పీలను అధికంగా ముద్రించి వాటిని ఏజెన్సీలకు రాయితీపై సరఫరా చేస్తున్నాయి. ఆ తర్వాత ఈ ఏజెన్సీలు అవే మందులను ప్రైవేట్ ఆసుపత్రులకు తక్కువ ధరలకు అందిస్తాయి. అయితే ప్రైవేట్ ఆసుపత్రులు తమ సొంత మెడికల్? షాపుల్లో కొన్ని నిర్దిష్ట బ్రాండ్ల మందులను నిల్వ చేస్తాయి. ఈ బ్రాండ్లు బయట అంత తేలికగా లభించవు. దీంతో రోగులు మరో గత్యంతరం లేక అక్కడే ఔషధాలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రైవేట్ హాస్పిటళ్లలోని డాక్టర్లు రాసిన మందుల గురించి తెలుసుకొని పలు ఫార్మసీల నిర్వాహకులు అవే మందులకు ప్రత్యామ్నాయ బ్రాండ్లను నిల్వ చేస్తున్నారు. వాటిని 10 నుంచి 15 శాతం వరకు రాయితీలను అందిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి సంబంధించిన మెడికల్? దుకాణంలో డిస్కౌంట్లు ఇవ్వకపోవడం, కంపెనీ వేరైనప్పటికీ మెడిసిన్? ఒకటేనని భావించి కొందరు బయటి దుకాణాల నుంచి కొనడానికి మొగ్గు చూపుతున్నారు. ఎమ్మార్పీ మీద ఎలాంటి నియంత్రణలూ లేకపోవడంతో మెడికల్ షాపుల యజమానులు జోరుగా వ్యాపారం చేస్తున్నారు.

## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్లు

**-మొదటిపేజీ తరువాయి**

రూ.4 కోట్ల చెక్కును అందించింది. జున్నార్ సోలార్ సిస్టమ్స్ సీఎండీ శేఖర్‌రెడ్డి, సీఈవో అనిల్‌బాబు, చైన్? ల్యాబ్స్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

**క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి**

సెంట్రలైజ్డ్ కిచెన్లన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి తెలిపారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలన్నారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం తెలిపారు. విద్యార్థులు కిచెన్లను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, ఇది శాశ్వతంగా కొనసాగే కార్యక్రమం అయినందువల్ల అధికారులు అత్యంత జాగ్రత్త వహించాలని సీఎం రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నమోదు చేయాలని సీఎం రేవంత్? అధికారులకు సూచించారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం

**-మొదటిపేజీ తరువాయి**

ప్రజా పాలనకు ఆయన ఆశయాలే కీలకమని వివరించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని సీఎం ట్వీట్ చేశారు. గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ నేతృత్వంలో ఎల్బీ స్టేడియంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 1157 చరకాలను గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ ప్రదర్శించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకటస్వామి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ హాజరయ్యారు. ?గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్?ను ప్రత్యేకంగా పరిశీలించారు.

**అసమానతలు లేని సమాజ నిర్మాణం**

సత్యాగ్రహ ఉద్యమం ద్వారా గాంధీ స్వాతంత్ర్యం సాధించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు లేని సమాజం నిర్మించాలని గాంధీ చెప్పారన్న ఆయన, 1924లో అస్పృశ్యతపై గాంధీ నిర్ణయం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని మార్చినట్లు తెలిపారు. హరిజన ఉద్ధరణ పేరుతో సమాజానికి దూరంగా ఉన్న జాతులను ఏకం చేశారని చెప్పారు. హిందూ-ముస్లిం భాయీభాయీ అని ఉద్యమంలోకి తీసుకువచ్చారని, జాతీయ ఉద్యమంతో బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. బాపూజీ ఉద్యమం గురించి తెలియని వారు దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. గాంధీజీని తక్కువ చేసి చూడాలనే ఆలోచనను బీజేపీ నేతలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు గాంధీ భవన్‌లోనూ మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు కాంగ్రెస్? నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కేసీఆర్ నివాళులు**

జాతిపిత మహాత్మా గాంధీకి బీఆర్?ఎస్? అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాళులు అర్పించారు. సహనంతో కూడిన ప్రజాస్వామిక పోరాటాల ద్వారా సామాజిక మార్పు సాధించడమే గాంధీజీ ఆశయమని అన్నారు. విద్వేషపూరిత పాలనా పద్ధతులను విడనాడి శాంతి సౌభ్రాతృత్వాలను నెలకొల్పడమే గాంధీజీకి మనం అందిం?చే ఘన నివాళి అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ అనుసరించిన ప్రజాస్వామిక శాంతియుత పోరాట కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తనకు స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు. తెలంగాణ సాధన కోసం తాను ఒంటరిగా ముందడుగు వేసిన నాటి నుంచి నేటి వరకు ఎన్ని కష్టాలొచ్చినా స్థిత ప్రజ్ఞతతో అనుసరిస్తున్న కార్యాచరణలో గాంధీజీ స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్? తెలిపారు.

## వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

**-మొదటిపేజీ తరువాయి**

కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంత ర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## నామమాత్రంగానే స్పందన

**-మొదటిపేజీ తరువాయి**

భాగంగా ఏఎస్‌డీడీ (మృతి చెందిన, చిరునామాలో సంబంధిత వ్యక్తులు లేకపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, డూప్లికేట్) వంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం 73.39 లక్షల మంది ఓట్లను తొలగించిన విషయం తెలిసిందే. ఆ ఓట్లలో చాలా వరకు ఎలాంటి విచారణ లేకుండా ఏఎస్‌డీడీ జాబితాలో చేర్చి, వారిని జాబితా నుంచి తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. రాజకీయ పార్టీలు కూడా ఓట్ల తొలగింపు అంశంపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తం చేశాయి.

**క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నం**

ఇలాంటి పరిస్థితులు ఎదురైన నేపథ్యంలో మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారులు పిలుపునిచ్చారు. అయితే ఓటర్ల జాబితా నుంచి తొలగిన వ్యక్తులంతా పెద్ద మొత్తంగా దరఖాస్తులు నమోదు చేసుకుంటారని ఎన్నికల అధికారులు భావించారు. కాగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. నిజానికి ఈ నెల 7 వరకు మాత్రమే ఫారం- 6, 7, 8 దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది. అయితే గాంధీ జయంతి, వారాంతం సెలవులు పోనూ మిగతా మూడు, నాలుగు రోజుల్లో భారీ ఎత్తున దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

**ఫారం-6కు 4.43 లక్షల దరఖాస్తులు**

దీనిలో ముఖ్యంగా ఫారం-6కు గురువారం వరకు 4.43 లక్షల దరఖాస్తులు అందాయి. వాస్తవానికి ఫారం- 6 నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు అంచనా వేశాయి. అయితే ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు నమోదు కాలేదు. ఎన్నికల అధికారులు ఫారం-6 పత్రాలను అందుబాటులో ఉంచకపోడవం కూడా దీనికి కారణమని ఆరోపణలు వస్తున్నాయి. బీఎల్‌వోల వద్దకు వెళ్లి ఫారం-6 పత్రాలు అడిగితే తమ వద్ద లేవంటూ వారు సమాధానం ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదులో ఇబ్బందులు తలెత్తుతుండటంతో అనేక మంది కొత్తగా ఓటరు నమోదుకు ఆసక్తి చూపడం లేదని రాష్ట్రంలోని పలు పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఫారం-7 ద్వారా 28,753 దరఖాస్తులు అందాయి. ముసాయిదా జాబితాలో ఉన్న ఏ ఓటరు మీదనైనా అనుమానం ఉంటే తొలగించేందుకు ఫారం-7 ద్వారా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్నికల అధికారులు ఫారం- 8 ద్వారా 3.35 లక్షల దరఖాస్తులు అందుకున్నారు. పేరులో సవరణ, చిరునామాలో మార్పులు వంటి వాటికి ఈ పత్రం ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

**గడువు పొడిగించే ఉద్దేశం లేదు**

సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసిందన్నారు. సర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో ఫామ్-6తో పాటు డిక్లరేషన్ తీసుకోవాలని ఈసీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సర్? నోటీసులు అందిన వారి వద్దకే బీఎల్‌వోలు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటారని సుదర్శన్? రెడ్డి తెలిపారు. నోటీసులు అందిన కుటుంబసభ్యులు అందరూ ఉండాల్సిన అవసరం లేదని, ఒకరు వివరాలు ఇస్తే సరిపోతుందని వివరించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈసీ ఈ మార్పులు చేసిందని చెప్పారు.

మన తొలివెలుగు

# కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్

అమెరికా వెళ్లాలి.. డాలర్ డ్రీమ్స్ నెరవేర్చుకోవాలి' అని భారత్‌లోని సగటు యువతలో చాలామంది ఆశపడుతూ ఉంటారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ అక్కడి విదేశీ విద్యార్థులు, యువత ఆశలపై నీళ్లు చల్లడం ప్రారంభించారు.ఒకప్పుడు ఇంజినీరింగ్ పూర్తయిందంటే అమెరికాలో ఓూ.. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. ఇదే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు, అక్కడి ఉద్యోగ మార్కెట్‌లో అనిశ్చితి, విదేశీ విద్యపై పెరుగుతున్న ఖర్చులు.. ఇవన్నీ విద్యార్థులను మరోసారి ఆలోచించేలా చేస్తున్నాయి.ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొంతకాలంగా కనిపిస్తున్న కొత్త ట్రెండ్ ఇదే. గతంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను ఒక ఆప్షన్‌గా మాత్రమే చూసిన విద్యార్థులు.. ఇప్పుడు దానినే మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో ఓూ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి వెళ్లడం కంటే.. స్వదేశంలోనే ఉద్యోగం సంపాదించి రెండుమూడేళ్లు అనుభవం పొందితే ఎలా ఉంటుందనే ఆలోచన పెరుగుతోంది. ముఖ్యంగా కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉండటం, ఉద్యోగ భద్రత ఉండటం విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వైపు మళ్లిస్తోంది.ఈ మార్పు విద్యార్థుల ఆలోచనల్లోనే కాదు.. ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ కనిపిస్తోంది. గతంలో చివరి ఏడాదిలో ప్లేస్‌మెంట్ కోసం సిద్ధమయ్యే విద్యార్థులు.. ఇప్పుడు రెండో సంవత్సరం నుంచే కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై దృష్టి పెడుతున్నారు.క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు ముందుగానే రిజిస్టర్ చేసుకుంటున్నారు. విదేశీ విద్యకు వెళ్లే ముందు ఉద్యోగం దొరికితే.. ఆ తర్వాత పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు.కానీ ఇక్కడా సవాళ్లు తప్పడం లేదు!విద్యార్థులు క్యాంపస్ ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. రిక్రూట్‌మెంట్ మార్కెట్ మాత్రం అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. గత మూడేళ్లలో అనేక కాలేజీల్లో క్యాంపస్‌కు వచ్చే కంపెనీల సంఖ్య తగ్గినట్లు విద్యాసంస్థలు చెబుతున్నాయి.ఒకప్పుడు కొన్ని కాలేజీలకు 50 నుంచి 80 వరకు కంపెనీలు వచ్చేవని, ప్రస్తుతం కొన్ని చోట్ల ఆ సంఖ్య 20 నుంచి 30కి పడిపోయిందని చెబుతున్నారు. దీంతో ఉద్యోగం కావాలనే డిమాండ్ పెరుగుతున్న సమయంలో.. ఉద్యోగ అవకాశాల సంఖ్య మాత్రం తగ్గడం విద్యార్థులకు మరో సవాలుగా మారుతోంది.క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మరో సమస్య కూడా విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చినప్పటికీ.. వెంటనే ఉద్యోగంలోకి తీసుకోకుండా నెలల తరబడి జాయినింగ్‌ను వాయిదా వేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి.దీంతో ఉద్యోగం వచ్చిందనే సంతోషం ఉన్నా.. వాస్తవంగా ఎప్పుడు పని ప్రారంభిస్తామనే అనిశ్చితి విద్యార్థులను వెంటాడుతోంది. కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఆలస్యాలపై కంపెనీలకు సంబంధించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండటం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.అయితే విద్యార్థులు పూర్తిగా అమెరికా కలను వదులుకున్నారని చెప్పలేం. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఇంకా ఉంది. కానీ 'ముందు ఉద్యోగం.. తర్వాత విదేశీ ప్రయాణం' అనే వ్యూహం మాత్రం బలపడుతోంది.ఇండియాలో రెండుమూడేళు పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత అమెరికా లేదా ఇతర దేశాలకు వెళ్లాలని కొందరు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రారంభంలో జీతం తక్కువగా ఉన్నా.. చేతిలో ఉద్యోగం, అనుభవం ఉండటం వల్ల భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వారు భావిస్తున్నారు.ఒకప్పుడు విదేశీ విద్య అంటే అధిక జీతం, అమెరికా ఉద్యోగం, సెటిల్‌మెంట్ అనే కల కనిపించేది. ఇప్పుడు విద్యార్థులు రిస్క్, ఖర్చు, వీసా, ఉద్యోగ భద్రత వంటి అంశాలను కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు.అందుకే అమెరికా వెళ్లడమే కెరీర్ విజయానికి ఏకైక మార్గం కాదనే భావన బలపడుతోంది. స్వదేశంలోనే మొదటి ఉద్యోగం సంపాదించి.. నైపుణ్యాలు పెంచుకుని.. అనుభవంతో తర్వాత విదేశీ అవకాశాలను పరిశీలిం చడం కొత్త కెరీర్ వ్యూహంగా మారుతున్నట్లు కనిపిస్తోంది.హెచ్-1బీ వీసా చార్జీలు అనూహ్యంగా పెంచడమే కాక, విద్యార్థి వీసాలపై వచ్చే వారిపై కఠిన నిబంధనలు విధించారు. దీంతో అక్కడ ఉంటున్న ఇండియన్స్ సహా ఇతర దేశస్థులకు ఉద్యోగ అవకాశాలు తగ్గడమే కాక, ఆ దేశానికి వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది.హెచ్-1బీ వీసా కింద నియామకాలు తగ్గించి స్థానికులనే నియమించుకోవడం మెల్లిగా ప్రారంభించాయి. డాలర్ల సంపాదన లక్ష్యానికి ట్రంప్ దెబ్బకొట్టడంతో అమెరికాకు వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. పోనీ ఎలాగోలా వెళ్దామని దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది విద్యార్థుల వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసాల తిరస్కరణ డాటాను పరిశీలిస్తే.. ప్రాంతాల వారీగా వాటిలో అసమానతలు పెరు గుతున్నాయన్న విషయం వెల్లడవుతున్నది. దీనివల్ల అమెరికాలో విద్యావకాశాలు యోగ్యత, ప్రతిభ కంటే భౌగోళిక పరిస్థితుల వల్లే ఎక్కువగా ప్రభావితమవు తున్నాయా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.అమెరికా విద్యావకాశాల విషయంలో ప్రాంతీయఅంతరం పెరుగుతున్నదని ఒక నివేదిక వెల్లడించింది. భారత దేశం సహా పాకిస్థాన్, నేపాల్, ఫిలిప్పీన్స్, కెన్యా, బ్రెజిల్, మెక్సికో, వియత్నాం, అర్జెంటీనా లాంటి గ్లోబల్ సౌత్ దేశాల నుంచి వచ్చే విద్యార్థి వీసా దరఖాస్తుదారులు, యూరప్, ఉత్తర అమెరికా నుంచి వచ్చే వారితో పోలిస్తే అధిక తిరస్కరణను ఎదుర్కొంటున్నారు.భారత స్టూడెంట్ల వీసా తిరస్కరణ ఇలా2023- 36%, 2024-53%, 2025-61% 2025 ఫిబ్రవరి నాటికి అమెరికాలో 3,78,787 మంది మన విద్యార్థులు ఉండగా, 2026 ఫిబ్రవరి



# ఎల్‌నినో ప్రభావం వల్ల కురవని వర్షాలు

# వ్యవసాయ రంగానికి సవాల్

ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై గట్టిగానే కనబడుతోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటి నుంచి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. ఫలితంగా రైతుల్లో దిగులు పెరుగుతోంది. మామూలుగా అయితే ఈ సీజన్‌లో 740.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. కానీ జూన్ 1 నుంచి ఇప్పటి వరకూ చూస్తే కాస్త అటు ఇటుగా 536.5 మిల్లీమీటర్లు మాత్రమే వర్షపాతం నమోదైంది. ఈ సెప్టెంబరులో మైనస్ 31 శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది.

సగటున చూస్తే రాష్ట్రవ్యాప్తంగా మైనస్ 21 శాతంపైగా లోటు వర్షపాతం కనిపిస్తుండటం కలవర పెడుతోంది. అసలు సీజన్ మొదట్లోనే నాసిరకం విత్తనాలతో ఇబ్బందులుపడ్డారు రైతులు. ఆ తరవాత సమయానికి రుణాలు అందకపోవడం, వర్షాభావ పరిస్థితులు సేద్యాన్ని ముందుకు సాగనివ్వలేదు. ఆదిలాబాద్, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, వనపర్తి సహా మొత్తం 18 జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 9 జిల్లాల్లో మాత్రమే 100% ఆయకట్టు పూర్తై పంటలు సాగవుతున్నాయి.



### గతేడాదితో పోలిస్తే 6 శాతం సాగు తగ్గింది

మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్, ఖమ్మం వంటి ఉమ్మడి జిల్లాల్లో ఈ సీజన్‌లో ఒక ఊరిలో వర్షం కురిస్తే పక్క గ్రామంలో చినుకే పడలేదు. మరికొన్ని చోట్ల కుండపోత కురిసింది. ఈ నెలాఖరుతో ఖరీఫ్ సీజన్ ముగియనుంది. ఈ తరుణంలో ఎల్‌నినో ప్రతికూలత ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం రూ. 1.32 కోట్లకు పైగా ఎకరాలుగా నిర్దేశించింది ప్రభుత్వం. కానీ వాతావరణ పరిస్థితులతో 1.24 కోటి ఎకరాలకే ఇది పరిమిత మైంది. గత ఏడాది వానాకాలంతో పోలిస్తే ఈ సీజన్‌లో 6% విస్తీర్ణం తగ్గిపోయింది. ప్రధాన ఆహార పంట వరి తీసుకుంటే సాధారణ సాగు విస్తీర్ణం 65,95,645 ఎకరాలు ఉండగా 55,89,862 ఎకరాల్లో మాత్రమే సాగవుతోంది. సానుకూల పరిస్థితులు ఈ తాజా వానా కాలంలో లేకపోవడం రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. పత్తి, మొక్కజొన్న పరిస్థితీ ఇంతే. ఇక జొన్న, సజ్జ, రాగి, కొర్ర, సామలు వంటి చిరుధాన్యాల పంటలు కాస్త ఆశాజనకంగా ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని మే, జూన్? నుంచి చెబుతున్నాం. అయినప్పటికీ జూన్?లో వర్షాలు పడకపోయేసరికి కొందరు రైతులు విత్తనాలు వేయలేదు. మరికొందరు రిస్క్? తీసుకొని వేశారు. వర్షాలు పడక పత్తి, మొక్కజొన్న పంట సగం కూడా చేతికి రాలేదు. కొందరు మాత్రం 5 ఎకరాల్లో పంటను వేద్దామనుకుంటే వాన కురుస్తున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక ఎకరం, ఆ తర్వాత మరో ఎకరం అలా పంటలు వేశారు - అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ముల్కనూర్ కో-ఆపరేటివ్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్

### నూనెగింజల పంటల సాగు పరిస్థితి ఇలా

ఇక నూనెగింజల పంటల సాగు కూడా చాలా నిరుత్సాహంగా సాగుతోంది. వ్యవసాయ శాఖ, యూనివర్సిటీ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో ఎంత అవగాహన కల్పించినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. సూపర్ ఎల్‌నినో ప్రభావం పుణ్యమాని వాతావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న నీటి వనరులను అత్యంత జాగ్రత్తగా వాడుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఓ పంట కాలంలో కురిసే వర్షపు నీటిని సంరక్షించుకోవాలన్నది సాగు రంగ నిపుణులు చెబుతున్న సూచన.

### కురిసిన వర్షాలతో కాస్తంత భర్తీ అయిన లోటు

ఈ ఆందోళనల మధ్య కాస్త ఊరట ఏంటంటే ఇటీవలి వాయుగుండం. ఉత్తర తెలంగాణలో ఈ వాతావరణ పరిస్థితుల కారణంగా వర్షాలు కురిశాయి. మంచిర్యాల, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్ సహా మరి కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వర్షాభావ పరిస్థితులతో అసలు పంటలు చేతికి అందుతాయా లేదా అన్న ఆందోళనలో ఉన్న రైతులకు ఇది కాస్త ఊరటనిచ్చింది. ఈ సీజన్‌లో ఇదే అతి పెద్ద వర్షం అని అంటున్నారు అన్నదాతలు. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ లెక్కల ప్రకారం జూన్ నుంచి సెప్టెంబర్ 24వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా 60 రోజుల పాటు వాన కురిసింది. ఇప్పటికే లోటు వర్షపాతం నమోదైన జిల్లాల్లో ఇప్పుడు కురిసిన వర్షాలతో కొంత లోటు భర్తీ అయ్యే అవకాశముంది.

### ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు

ఎల్‌నినో ప్రభావంపై ఖరీఫ్ సీజన్ ఆరంభం కంటే ముందే ప్రభుత్వం అప్రమత్తమైంది. అటు ఐసీఏఆర్, వ్యవసాయ వర్సిటీ కూడా రైతులకు సూచనలు చేసింది. కానీ ఎంత అవగాహన కల్పించినా ఆశించిన ఫలితం రాలేదు. నీరు ఎక్కువ అవసరమైన వరిసాగు వైపు మళ్లొద్దని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. అయినా రకరకాల కారణాలతో రైతులు వరి నాట్లు వేసుకున్నారు. ఇప్పుడు మంచి పొట్ట దశలో పంటలకు సరైన నీరు అందడం లేదు. చీడ పీడలు, తెగుళ్ల ప్రభావంతో పంటలు దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితుల్లో ధాన్యం ఉత్పత్తి తగ్గిపోయే సూచనలు కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. పైగా రానురాను ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రమవుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్?లో 10 లక్షల ఎకరాలు పైగా విస్తీర్ణంలో వరి పంట సాగు తగ్గిపోయింది. ఆ స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు మళ్లారు. కొందరు ఇంకా వేచి చూసే ధోరణిలో వర్షం రాక కోసం ఎదురు చూస్తున్నారు. ఇక ఆశించిన స్థాయిలో వర్షాలు పడే సూచనలు కనిపించడం లేదు. రాబోయే రబీ సీజన్ కోసం కసరత్తు మొదలైంది. భూగర్భ జలాలు పడిపోతున్నాయి. విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇలాంటి సమయంలో మళ్లీ రైతులంతా వరిపంట వైపు మళ్లితే ఇబ్బందులు తప్పవు. అందుకే వ్యవసాయ శాస్త్రవేత్తలు మరోసారి అప్రమత్తం చేస్తున్నారు. ఎల్‌నినో పరిస్థితులు 2026 చివరి నాటికి మరింత బలపడి 2027 ప్రారంభం వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే 11-12 నెలలపాటు తాగునీటి కోసం అధిక ప్రాధాన్యమిచ్చి ఎత్తిపోతల పథకాల ద్వారా రిజర్వాయర్లు, చెరువులు నింపేందుకు చర్యలు చేపట్టాలని చూస్తోంది ప్రభుత్వం. అనిశ్చిత వర్షపాతం, దీర్ఘకాలిక పొడి పరిస్థితులు దృష్ట్యా ప్రత్యేక "ఎల్‌నినో అసిస్టెన్స్ ఫండ్" ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. మరి ముందు ముందు పరిస్థితులు ఇంకెలా ఉంటాయి? ప్రభుత్వం ప్రణాళికలు ఎలా ఉండనున్నాయి? అన్నది చూడాలి.

# మళ్లీ ఉన్మాద ఛాయలు!

కొన్ని హఠాత్సంఘటనలు అరుదైన వ్యక్తులనూ, మనుషుల్లోని అసాధారణతనూ ప్రపంచం ముందు ఆవిష్కరిస్తాయి. బుధవారం ఒక దుండగుడి హైజాక్ యత్నంలో చిక్కుబడి, ప్రమాదపుటంచుల్లోపడిన ఫ్లై దుబాయ్ విమానం తిరిగి నిలదొక్కుకున్న ఉదంతంలో ఆ విమానం పైలెట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ పేరు ఇప్పుడు ప్రపంచం మూలమూలనా మార్మోగటానికి ఆయన ప్రదర్శించిన తెగువ, సాహసాలే కారణం. కో కెప్టెన్ దాడితో శరీరంనిండా కత్తిపోట్లున్నా, నెత్తురోడుతూ అపస్మారకంలోకి పోతున్నా కెప్టెన్ మచ్చర్ ఏమాత్రం జంకక సమయస్ఫూర్తితో, విమానాన్ని రక్షించి తీరాలన్న పట్టుదలతో కాక్‌పిట్ తలుపు లాక్ తెరవడం చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే సన్నివేశం. ఆయన స్ఫూర్తిదాయక వ్యవహారశైలి దేశదేశాల్లోని పైలెట్లకు, మొత్తం విమానయాన సిబ్బందికి భవిష్యత్తులో ఒక అధ్యయనాంశంగా మారుతుంది. సరిగ్గా పాతికేళ్లనాడు అమెరికాలో నాలుగు విమానాల్ని దారిమళ్లించి కూల్చివేసి, వేలాదిమంది మరణానికి కారణమైన ఉగ్రవాద ఉన్మాదంనుంచి ప్రపంచ దేశాలింకా సరైన గుణపాఠం నేర్చుకోలేదని ఈ హైజాక్ యత్నం రుజువుచేసింది. అది ఆత్మాహుతి దాడా... మరేదైనానా అన్నది తేల్చాల్సివున్నదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో సహా పలువురు చెబుతున్నా, దీనివెనక ఇరాన్ హస్తమున్నదని బ్రిటన్ ప్రధాని ఆండీ బర్న్‌హామ్ ఆరోపిస్తున్నారు. ఈ దుండగానికి కారకుడైన కో పైలెట్ ఒమన్ జాతీయుడు. 174 మంది ప్రయాణిస్తున్న ఆ విమానం ఎన్నో అవాంతరాలెదురైనా చివరకు సురక్షితంగా సౌదీ అరేబియాలో అడుగుపెట్టింది. కెప్టెన్ మచ్చర్‌పై కో పైలెట్ దాడి,వారి పెనుగులాట... అనుకోకుండా కాక్‌పిట్ తలుపు లాక్ తెరుచుకోవడం వంటి వరస పరిణామాలు అందులో ప్రయాణిస్తున్న వారందరినీ దిగ్భ్రాంతిలో పడేశాయి. ఈమధ్యలోనే విమానం నియంత్రణ కోల్పోయి నిమిషంలోపే 34,000 అడుగుల ఎత్తునుంచి 17,000 అడుగులకు పడిపోవటంతో ప్రయాణికులంతా ప్రాణభయంతో కేకలు వేయటం వీడియోలో రికార్డయింది. మరో 2,000 అడుగుల కిందకు జారాక అది మళ్లీ క్రమేపీ గాల్లోకి లేవడం ఒకరకంగా అదృష్టమని చెప్పాలి. ప్రయాణికుల్లో కొందరు చొరవగా లోపలికెళ్లి జరిగిందేమిటో గ్రహించి కోపైలెట్‌ను అదుపు చేయటం, ప్రయాణికుల్లో




ఒకరైన డెంటిస్టు రక్తస్రావం కాకుండా కెప్టెన్‌ను కాపాడటం ప్రశంసించ దగ్గ పనులు. ఇంకా ఆశ్చర్యకరమైన సంగతేమంటే... అనుకోకుండా ఆ విమానంలో రిలీఫ్ పైలెట్లు ఉండటం. అత్యవసర సమయంలో విమానం నడపాల్సిన కో పైలెటే నేరగాడు కావటం, పైలెట్‌కు స్పృహ లేకుండా పోవడం వంటి పరిణామాల మధ్య ఆ రిలీఫ్ పైలెట్లు లేకుంటే ఏం జరిగివుండేదో ఊహించుకుంటేనే వణుకొస్తుంది. అమెరికాలో జరిగిన ఉగ్రదాడి తర్వాత పైలెట్ లేదా కో పైలెట్ కోరుకుంటే తప్ప కాక్‌పిట్ తలుపు తెరుచుకోకుండా విమానాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. బయటినుంచి తెరిచే ప్రయత్నం దుర్లభమయ్యేంత పటిష్టంగా ఆ తలుపుంటుంది. హైజాక్ యత్నం, బెదిరింపులు వంటివి క్యాబిన్‌లో మాత్రమే జరుగుతాయనీ,కాక్‌పిట్ సురక్షితంగా ఉండేలా చూస్తే సరిపోతుందనీ ఈ సాంకేతికత తీసుకొచ్చారు. కానీ తాజా ఉదంతంలో ప్రమాదం క్యాబిన్‌లో కాకుండా, కాక్‌పిట్‌లోనే పొంచివుండటం గమనించదగ్గది. వీటి సంగతలావుంచి అసలు దుబాయ్‌లో కో పైలెట్ చాకుతో విధులకు ఎలా రాగలిగాడు? అంటే భద్రత విషయంలో మునుపటి అప్రమత్తత సన్నగిల్లిందన్నమాట! నిత్యం వేలాదిమంది ప్రయాణించే దుబాయ్ విమానాశ్రయంలో ఇలాంటి భద్రతాపరమైన లోపం చోటుచేసుకోవటం ఊహకందనిది. ప్రపంచం కక్షలు, కార్పణ్యాలతో భయానకంగా మారింది. ఇప్పుడు జరిగిన ఉదంతానికి పురిగొల్పిన పరిణామాలేమిటన్నది ఇంకా తెలియాల్సే వున్నా ఇజ్రాయెల్ గాజాలో సాగిస్తున్న మారణకాండకు ప్రతీకారంగా కో పైలెట్ ఆ దేశ పౌరులు అధికంగా వున్న విమానాన్ని కూల్చేయదల్చుకున్నాడన్న కథనాలు వెలువడుతున్నాయి. 'కంటికి కన్ను...' సిద్ధాంతం మనిషిని ఉన్మాదిగా మారుస్తుంది. సహేతుక పోరాటాలపై నీలినీడలు కమ్మేలా చేస్తుంది. ఒక ఉన్మాదానికి మరో ఉన్మాదం ఎప్పటికీ జవాబు కాదు.

## మహాత్ముడి ఆశయాలను ఆచరించడమే ఘన నివాళి

**కూకట్‌పల్లి :** మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్?1లో గాంధీజీ విగ్రహానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను అధికారులు గుర్తుచేసుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిజాయితీ, బాధ్యతాయుతమైన విధానాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.అనంతరం కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ డైరెక్టర్ (యూబీడీ), మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది గాంధీజీకి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**కరీంనగర్ :** బతుకమ్మ పండుగ సందర్భంగా సీతారాంపూర్ 23వ డివిజన్ బృందావన్ కాలనీలో పేద మహిళలకు కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ చీరలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న సంప్రదాయంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజల సంతోషంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అండగా నిలిచి సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. మహిళలందరూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు ఇక రిటైర్మెంటేనా?

**సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల భూదోపిడి ఆధారాలు చూపించలేదన్నదే బిఆర్ఎస్ నాయకుల బాదట**

**ముందున్నది మొసళ్ల పండగ**

**బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర**

**సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ :** సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ భారీ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ నాయకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ముఖరంపురలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రాబోయే రోజుల్లో సిరిసిల్లను కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయం ఇక్కడి నుండి మంత్రి పదవి ఇస్తామని ప్రకటిస్తే బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారని మొత్తం మీద భవిష్యత్తులో బిఆర్ఎస్ గెలిచే అవకాశం లేకున్నా ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులంతా కలిసి కేసీఆర్ ఇక రిటైర్మెంటే అని చెప్పకనే చెప్పారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.కేసీఆర్ అందుకే ఫాంహౌస్ లో నుండి బయటకు రావడం లేదని అన్నారు.ఒకవైపు బీఆర్ఎస్ నాయకుల భూదోపిడి పై విచారణ జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల మీటింగులో ఆధారాలు చూపించలేదని బిఆర్ఎస్ నాయకులు బాద పడుతున్నారని అన్నీ ఆధారాలు ప్రజల ముందు ఉంచుతారని ముందున్నది మొసళ్ల పండుగ బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర అని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఈ విలేఖరుల సమావేశంలో జీడి రమేష్,ఎండి చాంద్,ముక్క భాస్కర్,మహమ్మద్ ఖారీ,కుర్ర పోచయ్య,షబానా మహమ్మద్,అస్తపురం రమేష్, బషీర్,సాయిరాం,మాసుం ఖాన్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఎంబ్రాయిడరీ ఫోటోను కేంద్ర మంత్రి బండి సంజయ్ కు అందజేత..

**జమ్మికుంట :** గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, పర్యటనలో బాగంగా జమ్మికుంటకు విచ్చేసిన సందర్భంగా భాను టైలర్ నిర్వాహకులు భాను, శిరీష, అడ్వకేట్ దూడపాక శ్రీనివాస్,లు కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ పై వేసిన బండి సంజయ్ కుమార్, ఫోటోను వారికి జ్ఞాపికగా అందజేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాడి కృష్ణారెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేశం, కొలకాని రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాను టైలర్ ప్రతిభను కేంద్ర మంత్రి ప్రశంసించారు.

## గుడిబండలో ఘనంగా భూదానం

**ఆలయాలకు రెండెకరాల వ్యవసాయ భూమి విరాళం**



**కోదాడ :** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఒక గొప్ప దాతృత్వ కార్యక్రమం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎరగాని గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని, ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయాలకు భారీ భూదానాన్ని ప్రకటించారు.ఎరగాని గాంధీ చివరి కోరిక మేరకు, ఆయన కుమారుడు మరియు కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న యారగని రామయ్య ఈ ఉదార నిర్ణయాన్ని తీసుకున్నారు. గుడిబండ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయమునకు ఒక ఎకరం, అలాగే కొత్త గుడిబండ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయమునకు ఒక ఎకరం చొప్పున మొత్తం రెండెకరాల వ్యవసాయ భూమిని విరాళంగా (భూదానం) అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమికి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగింది. గుడిబండ గ్రామ ప్రజల తరఫున దాత యారగని రామయ్యకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. భగవంతుడు ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఆశీస్సులు అందించాలని గ్రామస్తులు కోరుకున్నారు.

## అప్పుల బాధతో రైతు మృతి

**పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి..**

**కుటుంబంలో విషాదఛాయలు**

**సి. బెళగల్ :** మండల పరిధిలోని పోలకల్ గ్రామానికి చెందిన రైతు కళ్లపారి చిత్రశేనుడు (45) అప్పుల బాధతో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనతో పోలకల్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్రశేనుడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించేవాడు. తనకు ఉన్న ఒక ఎకరం సొంత భూమితో పాటు మరో ఐదు ఎకరాల కౌలు భూమిని సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే వ్యవసాయంలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారం పెరగడంతో తీవ్ర మనోవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలో సెప్టెంబర్ 30న చిత్రశేనుడు పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.చిత్రశేనుడికి సుమారు రూ.10 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## ?1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**అక్టోబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడి**



**మన తొలివెలుగు వాజేడు ప్రతినిధి** వై. సర్వేశ్వరరావు (2అక్టోబర్ 2026) ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూములకు రక్షణ కల్పించే 1/70 చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. ?శుక్రవారం వెంకటాపురంలోని పర్శికగూడెంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెమ్ సాయి, ఆదివాసి నవనిర్మాణ సేన మండల అధ్యక్షుడు వాసం నారాయణ పర్యటించారు. గిరిజనేతరుల అక్రమ భూ ఆక్రమణలపై రెవెన్యూ, ఐ.టి.డి.ఎ అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరిపి, ఆక్రమిత భూములను తిరిగి ఆదివాసీలకే అప్పగించాలని వారు కోరారు. ?1/70 నిబంధనలు కఠినంగా అమలు చేయడం, పెండింగ్ భూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించడం, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ప్రధాన డిమాండ్లని తెలిపారు. ?ఈ డిమాండ్ల సాధనకై అక్టోబర్ 5న చేపడుతున్న 'భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడి మహాధర్నా'ను ఆదివాసీ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో కొప్పుల ఆది, మదనయ్య, లక్ష్మి, నాగరాజు, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఓయూ విజయవంతం చేయాలి

**అణగారిన వర్గాల విద్యార్థులకు ఎంఎస్ఎఫ్ ఆశాకిరణంగా నిలవాలి: పంగ ప్రణయ్ కుమార్ మాదిగ**



**మన తొలివెలుగు । రంగారెడ్డి:** అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మేడిపల్లి మండల కేంద్రంలో మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు కాటపాక అభిషేక్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా పంగ ప్రణయ్ కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించనున్న ఈ జాతీయ ప్రతినిధుల సదస్సు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకే పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో విద్యార్థి సమస్యలపై ప్రభావం చూపేలా నిర్వహించాలని అన్నారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం విప్పే బలమైన విద్యార్థి శక్తిగా ఎంఎస్ఎఫ్ నిలవాలని ఆకాంక్షించారు. పీడిత వర్గాల విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేసే పాలకులకు ఈ సదస్సు ఒక హెచ్చరికగా నిలవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు బలమైన వేదికగా ఎంఎస్ఎఫ్, ఎంఎస్ యు భవిష్యత్తులో ఎదగాలని, అందుకు జాతీయ ప్రతినిధుల సదస్సును అత్యంత విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మేడిపల్లి మండలం నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీకి తరలివచ్చి చలో ఓయూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బండారి సాయి మాదిగ, మైసగాళ్ల శివ మాదిగ, కూతాడి సంపత్, మండల ప్రధాన కార్యదర్శి సి హెచ్ శివ, మండల ఉపాధ్యక్షులు ఉపేంద్ర, విక్రమ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి, ప్రపంచ వృద్ధుల దినోత్సవం

**పలు సేవా కార్యక్రమాలు**





**మన తొలివెలుగు । హైదరాబాద్:** గాంధీ జయంతి మరియు 23వ ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ దోమలగూడలోని ఏ.వి. కాలేజీలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస హాస్పిటల్, సంతోష్ నగర్ వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు, సీనియర్ సిటిజన్స్ హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఏ గవర్నర్ ఎల్.ఎన్ డాక్టర్ సురేష్ జగ్నని హాజరై విజయవంతం చేశారు. ఈ హెల్త్ క్యాంప్లో భాగంగా ఆర్థోపెడిక్ బోన్ స్ట్రెంగ్త్ అసెస్మెంట్, ఫిజీషియన్ కన్సల్టేషన్ నిర్వహించి, పాల్గొన్న సీనియర్ సిటిజెన్స్ కి అవసరమైన వైద్య సలహాలు, చికిత్సా సూచనలు అందించారు. లయన్ డాక్టర్ బండారు ప్రభాకర్ చైర్పర్సన్ మరియు స్పాన్సర్గా నిర్వహించిన బతుకమ్మ వేడుకలను లయన్ డీఆర్ . బండారు సుజాత , లయన్ శేఖర్ ప్రత్యేకంగా సహకరించారు. అనంతరం అందించిన బహుమతుల స్పాన్సర్లుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ ప్రెసిడెంట్ మరియు వెంకటేశ్వర్ రెడ్డి (ఎస్ ఎన్ కార్ డెకర్స్ చంపాపేట్ యజమాని ) సెక్రెటరీ లయన్ మనిషా సింగ్-- , కోశాధికారి లయన్ నవీన్ సహకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. వృద్ధుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా వారికి అండగా నిలవడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి , సినియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కళ్యాణ్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ గంగాధర్, ఆసుపత్రి వైద్యులు, లయన్ ప్రమోద్ సింగ్ , లయన్ రమా రెడ్డి, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట, కొలనుపాక దేవాలయాలను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి





**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (2 అక్టోబర్2026)** యాదగిరిగుట్ట, కొలనుపాక ఆలయాలను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్. మహదేవన్. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్. మహదేవన్ యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని, కొలనుపాక శ్రీ సోమేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.
యాదగిరిగుట్టకు విచ్చేసిన జస్టిస్ ఆర్. మహదేవన్‌కు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఖూూ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అతిథికి పోలీసుల ఆధ్వర్యంలో గౌరవ వందనం (+ఋుతీఎ శీట ఎశీఅశీబతీ) సమర్పించారు. అనంతరం జస్టిస్ ఆర్. మహదేవన్ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొలనుపాక శ్రీ సోమేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఖూూ కూడా జస్టిస్ ఆర్. మహదేవన్ వెంట ఉన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం అవసరమైన భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ చర్యలను సమన్వయంతో చేపట్టింది.

## బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు బీసీ గర్జన ఒక దిక్సూచిలా మారుతుంది

**ఓబీసీ కులగణన సాధనకై చలో శంషాబాద్**



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి (2 సెప్టెంబర్ 2026)** ఓబీసీ కుల గణన సాధనకై, రాజకీయ పార్టీలకు అతీతంగా ఓబీసీ నాయకులు, మేధావులు యువత ఒకే వేదికపైకి వచ్చి ఈ నెల 4వ తేదీన శంషాబాద్‌లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించబోయే గర్జన సభ ద్వారా బీసీల సత్తా చాటాలని మహేశ్వరం మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేయడం, ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో తరలించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించడంలో కుల గణన కీలకమైన అంశమని ఆయన పేర్కొన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే వారి జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన స్పష్టమైన గణాంకాలు అవసరమన్నారు. ఓబీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభకు మహేశ్వరం మండలం నుంచి వెయ్యి మందికి పైగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను సభకు తరలించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అల్లె కుమార్, సి.హెచ్ యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, కూన యాదయ్య, , ఆవుల యాదయ్య, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల వేళ చంద్రుపట్లలో గ్రామసభ

**ఉప సర్పంచ్, వార్డు సభ్యుల డుమ్మా**



**మన తొలివెలుగు వాజేడు ప్రతినిధి వై. సర్వేశ్వరరావు (2అక్టోబర్ 2026)** చంద్రుపట్ల గ్రామపంచాయతీలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ అనుముల సంధ్యారాణి, కార్యదర్శి బంధం రవీందర్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో గ్రామంలో నెలకొన్న సమస్యలు, స్వచ్ఛ భారత్, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ?అయితే ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ గ్రామసభకు ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు ఒక్కరు కూడా హాజరు కాకపోవడం విమర్శలకు దారితీసింది. గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన ప్రజా ప్రతినిధులే గైర్హాజరు కావడంతో గ్రామసభ ప్రాధాన్యత దెబ్బతింటోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ బాగుతు సమ్మక్క, అంగన్‌వాడీ టీచర్లు విజయనిర్మల, ఆలం పద్మ, సీనియర్ మేట్ గోగు తిరుపతిరావు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీల ఆధునీకరణకు, చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (2 సెప్టెంబర్ 2026)** భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా క్షేత్రంలో ప్రజా సేవ లో 25 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా, ప్రధాన మంత్రిగా దేశ సేవకి ప్రజా సేవకు కృతజ్ఞతతో రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు సేవ సంకల్ప్ అభియాన్ లో భాగంగా అంగన్ మిలన్ సేవ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మీర్పేట్ క్లస్టర్ 2 లో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి టీచర్స్, వర్కింగ్ స్టాఫ్ కు అభినందనలతో కూడిన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జ్, రాష్ట్ర నాయకుడు అందెల శ్రీ రాములు విచ్చేసి స్మార్ట్మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో చిన్నారుల ఆరోగ్యం, భవిష్యత్తు కోసం అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి రాజు ముదిరాజ్, శ్వేత, మమత, ప్రధాన కార్యదర్శులు సిద్దాల శ్రీనివాస్, కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు సుల ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ నాయకులు సోమేశ్వర్, మాజీ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, రాజ్ శేఖర్ రెడ్డి, కీసర హరినాథ్ రెడ్డి, గౌరీ శంకర్, మేకల రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం జగన్, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, కృష్ణ, ఎడ్ల మల్లేష్ యాదవ్, మల్లికార్జున్, ఉదయ్, వంటేరు నరసింహ రెడ్డి, తులసి వెంకటేశ్వర్లు, నిఖిల్ సింగ్,మల్లారెడ్డి, రవీందర్, ఆంజనేయులు ప్రసాద్, కృష్ణ, ఆనంద్, లింగ స్వామి, శ్రీను, అంజయ్య, నరసింహ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్బంగా , స్వచ్ఛభారత్, పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేసిన ఈటెల రాజేందర్

**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :** కొంపల్లి డివిజన్ లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు సతీష్ సాగర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్బంగా స్వచ్ఛభారత్, పారిశుద్ధ కార్మికులకు సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మరియు బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి హాజరై గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేసి గవర్నమెంట్ స్కూల్ స్వచ్ఛభారత్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు శేఖర్ యాదవ్ బీజేపీ జిల్లా నాయకులు రాజిరెడ్డి శివాజీ రాజా మాధురి జనార్దన్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు సతీష్ సాగర్ శ్రీనివాస్ యాదవ్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు సాయి కృష్ణ రెడ్డి శ్యామ్ కిరణ్ రెడ్డి బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు మహీంద్ర ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో జర్నలిస్టుల నిరసన..

**క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలని డిమాండ్**




**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :** ? జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, టియుడబ్ల్యూజే (టి యు డబ్ల్యూ జె ) హెచ్-143 యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నిరసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ?షాపూర్ నగర్‌లోని మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలదండలు వేసి, అనంతరం వినతి పత్రం అందజేశారు. ఆ తర్వాత షాపూర్ నగర్‌లోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద పోస్ట్ కార్డుల ద్వారా ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ?ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సమానంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డును వర్తింపజేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ?ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శివాజీ, కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యూజే హెచ్-143 అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, (టెంజు) అధ్యక్షులు ఎర్రోళ్ల కృష్ణ, కుత్బుల్లాపూర్ ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, జుట్టు సాయిలు, కార్యదర్శులు ప్రసాద్, యేర్రం శ్రీనివాస్ గుప్తా, జుట్టు యాకుబ్, పల్నాటి శివకుమార్, పాండురంగం, సభ్యులు శ్రీరామ రాజు, ఎన్. శివకుమార్, సూర్యచంద్ర, ప్రసాద్, మహేష్,మని ప్రసాద్, కామేష్ తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి రోజున గాంధీ విగ్రహ దాత జనగాం పాండు.





**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (2 అక్టోబర్2026)** మన తుకాపురం గ్రామంలో సొంత డబ్బులతో గాంధీ విగ్రహ దాత గ్రామ సర్పంచ్ జనగాం పాండు ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహ ఆవిష్కరణ మరియు మహిళా భవన్ ఓపెనింగ్ కి ఈ యొక్క కార్యక్రమం తుకాపురం గ్రామ సర్పంచ్ జనగాం పాండు, ఉపసర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, వార్డ్ మెంబర్ల ఒకటో వార్డ్ మెంబర్ జనగాం ఇందిరమ్మ యాదయ్య, రెండో వార్డ్ మెంబర్ రత్నపురం శ్రీకాంత్ మూడో వార్డ్ మెంబర్ జనగాం మహేష్ నాలుగో వార్డ్ మెంబర్ రాసాల శరత్ ఏడో వార్డు నెంబర్ వల్లపు సతీష్ యాదవ్ మరియు ఎనిమిదో వార్డ్ మెంబర్ ముంత కృష్ణవేణి రమేష్ మరియు తొమ్మిదవ వార్డ్ మెంబర్ దొమ్మాటి భాగ్యలక్ష్మి దేవేందర్ పదో వార్డ్ మెంబర్ ఎలకొండ అలివేల రాజశేఖర్ రెడ్డి, వీరందరి ఆధ్వర్యంలో ఒక కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి. మరియు మున్సిపల్ చైర్మన్ తంగలపల్లి శ్రీవాణి రవికుమార్,గ్రంధాల చైర్మన్ అవేస్ చిస్తి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షుడు టిఆర్ఎస్ పార్టీ ఏవి కిరణ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు మాజీ ఎంపిటీసీలు రాసాల మల్లేష్, నల్ల మాస సత్యనారాయణ మాజీ సర్పంచులు పుట్టా అరుణ వీరేష్ నోముల పద్మ మహేందర్ రెడ్డి మాజీ పాలకవర్గాలు మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి, ముంత సతీష్,మన తుకాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కులు ఉప్పలయ్య మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగాం సత్తయ్య,జనగాం మల్లేష్ నలమస రవి గౌడ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి మరియు సత్య రెడ్డి పిఏసి చైర్మన్ ఫకీర్ కొండల్ రెడ్డి మరియు డైరెక్టర్ రాసాల శ్రీశైలం రచ్చ శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నీలం ఓంప్రకాష్ గారు యువత రాసాల రణధీర్ యాదవ్ గారు రాసాల సందీప్ యాదవ్ గారు రాసాల క్రాంతి యాదవ్ రాసాల కృష్ణ యాదవ్ రాసాల మహేష్ యాదవ్ రాసాల పరమేష్ యాదవ్ వల్లపు శివాజీ యాదవ్ పాశం ప్రసాద్ ఎలకొండ సుధాకర్ రెడ్డి,రత్నపురం సురేందర్, మాకోలు భాను ప్రసాద్, జక్కడి శేఖర్ రెడ్డి.

## గాంధీజీ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తుంది



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ( 2 సెప్టెంబర్ 2026)** మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సెక్రటరీ ఎల్మేటి అమరేందర్ రెడ్డి తెలిపారు. బాలాపూర్ డివిజన్ (62) మల్లాపూర్ చౌరస్తాలో సీనియర్ నాయకులు గుండ్ల కొమురయ్య వరికుప్పల సురేష్ రాజ్ సంయుక్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ దేశానికి చేసిన సేవలను, అహింసా మార్గంలో స్వాతంత్ర్య సాధన కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను మనం అందరం స్ఫూర్తిగా తీసుకోవాలి. అహింస, సత్యాగ్రహ మార్గాలలో దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారంగారి శ్రీధర్ ,జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టగల్ల జగన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్ , నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మాదరి శ్రీనివాస్ , బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు బంగారు అశోక్ , నాదర్ గూల్ డివిజన్ ప్రెసిడెంట్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి , షాహిన్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ అహ్మద్ బామ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, కంటెస్టెడ్ ఎంపీటీసీలు గుండోజి వెంకటా చారి, ఎర్ర సుదర్శన్, పార్టీ నాయకులు పెత్తుల్ల ఆనంద రెడ్డి, టేకుల శ్రీకాంత్ రెడ్డి, వంగేటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర సురేందర్, మేకల మాణిక్యం, యువ నాయకులు చింతపట్ల పవన్, చింతకింది భాను, పెద్దేళ్ళగారి సుదర్శన్, కార్యకర్తలు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు, కాలనీవాసులు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (2 సెప్టెంబర్ 2026)** జల్ పల్లి సర్కిల్ పరిధిలోని వాది ఏ ముస్తఫా కాలనీలో 60 నూతన విద్యుత్ స్తంభాలను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు షేక్ అఫ్జల్, హుస్సేన్, ఆల్ ఆఫ్ తదితరులు పనులను పర్యవేషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా వేధిస్తున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించిందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి గ్రామంలో నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు అని తెలిపారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు లేక కర్రలు కట్టుకుని వేర్లను ఏర్పాటు చేసుకునేవారు, వైర్లు కిందకు వేలాడుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. చిన్నపాటి గాలివాన వచ్చినా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు, ప్రమాదాలు జరుగుతాయేమోనని ప్రజలు భయాందోళనలకు గురయ్యేవారన్నారు. ఈ సమస్యపై గ్రామస్థులు, స్థానిక నాయకులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించి, నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంపై విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, లైన్‌మెన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రీతిపాత్రమైన పరిశుభ్రతను నిత్య జీవితంలో భాగం చేసుకోవడమే గాంధీకీ ఇచ్చే నిజమైన నివాళి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (2 సెప్టెంబర్ 2026)** పరిశుభ్రత - ప్రతి ఒక్కరీ సామాజిక బాధ్యత పరిశుభ్రత అనేది కేవలం పారిశుధ్య కార్మికుల పని మాత్రమే కాదని, ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని జల్ పల్లి డిప్యూటీ సర్కిల్ కమీషనర్ వెంకట్రావు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు, మేనేజర్ వినయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మోయిన్ బాబా, సూపర్వైజర్ బుడుమాల కుమార్ తదితర సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ గాంధీజీకి కేవలం పూలమాలలు వేసి నివాళులు అర్పించడమే కాకుండా ఇంటి నుంచే మార్పు రావాలన్నారు. మన ఇళ్లతో పాటు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధుల బారిన పడకుండా సమాజాన్ని రక్షించవచ్చన్నారు. ఇదే గాంధీజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.

## అక్టోబర్ 4న శంషాబాద్ మండలం గొల్లపల్లి లో జరగబోయే ఓ బీ.సీ గర్జనను విజయవంతం చేయాలి

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (2 సెప్టెంబర్ 2026)** బీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం త్వరలో నిర్వహించ తలపెట్టిన ఓబీసీ గర్జన మహాసభను భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లెల గూడ డివిజన్ (59)అధ్యక్షుడు సిద్ధాల శ్రీశైలం పిలుపునిచ్చారు. జిల్లెల గూడ డివిజన్ (59)అధ్యక్షుడు సిద్ధాల శ్రీశైలం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఓబీసీ గర్జన అక్టోబర్ 4న శంషాబాద్ మండలం గొల్లపల్లి లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓ.బీ.సీలకు సామాజిక న్యాయం కల్పించడంలో కుల గణన కీలకమైన అంశమని ఆయన పేర్కొన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే వారి జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన స్పష్టమైన గణాంకాలు అవసరమన్నారు. బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని డివిజన్ల నుంచి కుల మతాలకు అతీతంగా విచ్చేసి విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మీర్ పేట్ 60వ డివిజన్ అధ్యక్షుడు చల్లా బాల్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ సిద్ధాల దశరథ్, మీర్ పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, మాజీ ఎంపీటీసీ పోరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎరుకట్ల వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బైగల్ల కార్తిక్, కాంటెస్టెడ్ కార్పోరేటర్ దాసరి కిరణ్, కామోజీ తిరుపతయ్య, ఐతరాజు భాస్కర్, బచ్చనబోయిన సైదులు, పైళ్ల శేఖర్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.



## గోస విన్నారు.... గూడును కల్పించారు.... గుండెల్లో నిలిచారు.



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :** వీసొంతింటి కలను సాకారం చేసి నేటికీ మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బాచుపల్లి 2 బిహెచ్కె డబుల్ బెడ్ రూమ్ ఓనర్స్ లబ్ధిదారులు జరుపుకున్న వేడుకల్లో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని కేక్ కట్ చేశారు. పేదోడి సొంతింటి కలను సాకారం చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తూ పట్టాలను పంపిణీ చేసి నేటికి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బాచుపల్లి 2 బిహెచ్కె డబుల్ బెడ్ రూమ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు కేక్ ను కట్ చేసి నాటి గురుతులను జ్ఞప్తికి తెచ్చుకుంటూ నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కేక్ ను కట్ చేసి 2 బిహెచ్కె లబ్ధిదారులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలోపే అభివృద్ధి, సంక్షేమమనే జోడెడ్లను ఏకకాలంలో విజయవంతంగా నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథాన నిలిపిన మహానేత కెసిఆర్ అని అన్నారు.పేదోళ్ల గోసను విని.... వారికి గూడును కల్పించి ఆత్మగౌరవంగా బ్రతికేలా సొంతింటి కలను నెరవేర్చిన నాయకుడు కెసిఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో అభివృద్ధి గాడిన పడుతుందన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల సత్యనారాయణ, జయరాజు, మోహన్, దుర్గాప్రసాద్, మల్లేష్, నరసింహ గౌడ్, లక్ష్మణ్, శ్రీకాంత్, బద్రీనాథ్, రామారావు, శివ, నరసింహులు, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో, మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ,దేగల సతీష్, మరియు డివిజన్ కార్యకర్తలు కుత్బుల్లాపూర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతాలు, సత్యం, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన మహోన్నత సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మీ , మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరేష్, గడ్డం రాజేందర్ రెడ్డి, డిసిసి సెక్రెటరీ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, సిద్ధనోళ్ల సంజీ వరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, ఇరుగు రాధాకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగయ్య, జిల్లా కార్యదర్శి ఎం.డి. జాకీర్, బండి శ్యామ్ గౌడ్, జిల్లా కార్యదర్శి బంటు నరేష్, పి. మహిపాల్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి గుమ్మడి మధుసూదన్, గోలి రమేష్ గుప్తా, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, బి. మల్లారెడ్డి, ఎం. వెంకటేష్ ముదిరాజ్, జి. రమేష్, ఎస్. నరసింహులు, కే. శ్యామ్ రావు, డి. ఆనంద్ కుమార్ ,గురు ప్రసాద్,వి రమేష్,సత్యనారాయణ, వికాస్ సింగ్,చార్లెస్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

**కూన శ్రీశైలం గౌడ్**



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :** షాపూర్ నగర్ లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం షాపూర్ నగర్‌లోని తన నివాసంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి అనే మూడు ప్రధాన సూత్రాలతో భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపించారని గుర్తుచేశారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

## ప్రెస్ కౌన్సిల్ స్థానంలో 'మీడియా కమిషన్' ఏర్పాటు చేయాలి

**వనపర్తిలో జర్నలిస్టుల భారీ నిరసన ధర్నా**

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి**






**మన తొలివెలుగు ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** ప్రస్తుతం ఉన్న ప్రెస్ కౌన్సిల్ స్థానంలో పూర్తి అధికారాలు కలిగిన 'మీడియా కమిషన్'ను ఏర్పాటు చేయడంతో పాటు జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తక్షణమే తీసుకురావాలని ట్ టియుడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా ఐజేయూ పిలుపు మేరకు శుక్రవారం వనపర్తి గాంధీ చౌక్‌లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాధవరావు, కార్యదర్శి బి.రాజుల ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ నిరసన ధర్నా చేపట్టారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మధుగౌడ్ మాట్లాడుతూ.. విలేకరులపై పెరుగుతున్న దాడులను అరికట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం నూతన వేజ్ బోర్డు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మెల్యే మేఘరెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ నాయకులు శ్రీనివాసులు, ఆంజనేయులు సాగర్, నరసింహరాజు, నల్లగొండ్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో గాంధీజీ జయంతి వేడుకలు



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట పోలిస్ స్టేషన్ ఎస్ హెచ్ వో ఎన్. సురేష్, డీఐపీ పి. నరేంద్రరెడ్డి, పోలీస్ సిబ్బంది కలిసి మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలను స్మరించుకున్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గా భవాని మాత మరియు సేవాలాల్ మహారాజ్ పూజా కార్యక్రమం లో పాల్గొన్న పుప్పాల భాస్కర్



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**సూరారం డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్‌లో రామ్ సింగ్ మహారాజ్ గారి తనయుడు దశరథ్ ఆధ్వర్యంలో దుర్గా భవాని మాలధారులు మరియు సేవాలాల్ మహారాజ్ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంత్రా తపస్వి రామ్ రావ్ మహారాజ్ మనవడు శేఖర్ మహారాజ్ విచ్చేసి భవాని మాతకు, సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భవాని మాత నవరాత్రి పూజా కార్యక్రమాలను పుప్పాల భాస్కర్ అభినందించారు. భక్తి, ఆధ్యాత్మికతతో ఇలాంటి పూజా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా దాస్ మహారాజ్, గోపాల్ నాయక్, ప్రసాద్ నాయక్, శంకర్ నాయక్, తాటి రవికుమార్, డేవిడ్, శివ తదితరులతో పాటు భవాని మాల ధరించిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అహింసా ఆయుధంతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని వణికించిన మహాత్ముడు గాంధీజీ



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (2 సెప్టెంబర్ 2026)** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మీర్ పేట్ డివిజన్ ప్రెసిడెంట్ చల్లా బాల్ రెడ్డి, జిల్లెలగూడ డివిజన్ అధ్యక్షుడు సిద్ధాల శ్రీశైలం ఆధ్వర్యంలో జిల్లెలగూడ సందె చెరువు కట్ట పైన ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించడంలో అగ్రగణ్యుడైన మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటికీ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. బ్రిటీష్ వారి తుపాకులు, లాఠీలకు భయపడకుండా కేవలం శాంతి అనే ఆయుధంతో దేశ ప్రజలను ఏకం చేసి, పరాయి పాలన నుండి దేశానికి విముక్తి కలిగించిన మహోన్నత శక్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతలు పల్లె పాండు, సిద్దాల దశరథ, వెంకటేశ్ గౌడ్, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, కిసరి యాది రెడ్డి , గజ్జల రామచందర్, కొంద్రా సంతోష్, పైళ్ళ శేఖర్ రెడ్డి , బైగల్ల ఓం ప్రకాష్ , కోళ పరశురామ్, ప్రభుగుప్తా, రాజు, సైదులు యాదవ్, ముర్లీష్ గౌడ్, కొటేష్, కాల కుమార్, సొంటి వెంకటేష్ దేవ్గొని కృష్ణ, జూలూరు మనోహర్ గుప్తా, మనోహర్ గుప్తా, శ్రీనివాస్, రవీందర్, దయాకర్, పుత్తడి సుధాకర్, మల్లేష్ , బలరాం ఆగమయ్య, సర్పంచ్ సిద్దాల మల్లేష్, రవీందర్ చారి, బి నరసింహా,సోషల్ మీడియా కన్వీనర్లు ఐతరాజు భాస్కర్, సిద్దేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయం జరిగిన కార్మికునికి అండగా ....

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని " గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియా జెసిజి" కంపెనీ లో కృష్ణ అనే కార్మికుడు కంపెనీలో గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు... కంపెనీ యజమాన్యం కృష్ణ అనే కార్మికునికి కు గత సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 24000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది... రెండు నెలల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ మేనేజ్ మెంట్ ను ఎన్నిసార్లు అడిగిన కృష్ణ అనే కార్మికులు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు కృష్ణ కు రావాల్సిన సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 24000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికుడు కృష్ణ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడం లో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# తాజ్ పూర్ లో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (2 అక్టోబర్2026)**ఉతాజ్ పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్ గారి అధ్యక్షతన 'గాంధీ జయంతి'ని పురస్కరించుకొని ప్రత్యేక గ్రామ సభకార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ గ్రామ సభలో పాల్గొన్న ముఖ్య అతిధులు మరియు అధికార యంత్రాంగం శివ శంకర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్, అనురాగ్ జయంతి జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి, కిరణ్ చరణ్ పాడే ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీలక్ష్మి స్పెషల్ కమిషనర్, శ్రీనివాస్ శేషు కుమార్ డిప్యూటీకమిషనర్, సురేష్ బాబు డైరెక్టర్,వైష్ణవి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ సైంటిస్ట్, అబేద్ ఖాన్ టెక్నికల్ ఎక్స్పర్ట్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ డిప్యూటీ జజుూ, విజయలక్ష్మి ఎంపీడీఓ భువనగిరి,దినకర్ మండల పంచాయతీ అధికారి, రాజశేఖర్ జిల్లా ఇంజనీరింగ్ కన్సల్టెంట్,నవీన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ర్యాకల సంతోష శ్రీనివాస్ సర్పంచ్ తాజ్ పూర్, డా, ర్యాకల శ్రీనివాస్ సామాజిక వేత్త, ాఖ ఫౌండేషన్ చైర్మన్,వరిగంటి కృష్ణ ఉపసర్పంచ్ – తాజ్ పూర్, తదితర అధికారులు, వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మొట్ట మొదటగా గాంధీ విగ్రహానికి పూల దండ వేసి జయంతి వేడుకులతో సభను ప్రారంభించారు.సభలో ప్రధానంగా తాజ్ పూర్ గ్రామములో చేసిన ఇంకుడు గుంతలు,వర్టికల్ సోక్ పిట్, పాఠశాల లో గల రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ తదితర అభివృద్ధి పనులను ఈ పర్యటన లో సందర్శించారు.ఈ సందర్భంగా ్రా. శివ శంకర్, ఘూూ డైరెక్టర్ మాట్లాడుతూ, కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కూలీలకు జూన్ 2027 వరకు నిరంతరంగా ఉపాధి కల్పించేందుకు అవసరమైన పనులను





ముందుగానే గుర్తించి ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో తయారు చేసిన సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ ల ద్వారా సహజ వనరులు, భౌగోళిక పరిస్థితులు మరియు ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ తయారు చేసి, గ్రామానికి అవసరమైన పనులను గుర్తించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా వికసిత్ భారత్ గ్రామ పంచాయతీ ప్లాన్ రూపొందించి, అందులో గ్రామీణ ప్రాంతానికి ఉపయోగకరమైన నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు మరియు సహజ వనరుల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ ప్రణాళికలో భాగంగా ఇంకుడు గుంతలు ఫారం పాండ్లు కమ్యూనిటీ సోక్ పిట్లు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లు బోర్ రీచార్జ్ పిట్లు చెక్ డ్యామ్‌లు వంటి నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాల అభివృద్ధికి సంబంధించిన పనులను గ్రామ అవసరాలకు అనుగుణంగా గుర్తించి, గ్రామ సభ ఆమోదంతో ప్రణాళికలో చేర్చాలని తెలిపారు.అలాగే జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ నినో ఉన్నందున వర్షాధార పంటలపై ఆధార పడకుండా పంట మార్పిడి కి వెళ్లాలని, జల సిరి పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపినారు.గ్రామంలో అందుబాటులో ఉన్న సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, గ్రామ ప్రజలకు ఉపాధి కల్పన మరియు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ పనులను ఎంపిక చేసుకోవాలని సూచించారు.గ్రామ సభలో అధికారులు కార్యక్రమం లక్ష్యాలు, గ్రామీణ ఉపాధి అవకాశాలు, నీటి సంరక్షణ పనుల ప్రాధాన్యత మరియు గ్రామాభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం గురించి గ్రామ ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, మరియు వార్డు సభ్యులు,గ్రామ ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి, గ్రామ సభ ద్వారా ప్రణాళిక రూపొందించేందుకు సహకరించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, వాటిని ప్రణాళికలో చేర్చేందుకు తమ సూచనలు మరియు అభిప్రాయాలను తెలియజేశారు.అదేవిధంగా మండల స్థాయి అధికారులు ,గ్రామ స్థాయి అధికారులు ఈ గ్రామ సభలో పాల్గొన్నారు.

# లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

**దేశ సేవ, నిజాయితీ, నిరాడంబరతకు శాస్త్రి ప్రతీక**

**31వ వార్డు బంజారాహిల్స్‌లో ఘనంగా జయంతి వేడుకలు**

**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (2 అక్టోబర్2026)**భారతదేశ మాజీ ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్తుడు, నిరాడంబరతకు ప్రతీక లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను భువనగిరి పట్టణంలోని 31వ వార్డు బంజారాహిల్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ పాల్గొని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న నిబద్ధతను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, లాల్ బహదూర్ శాస్త్రి దేశ సేవకు, నిజాయితీకి, క్రమశిక్షణకు, నిరాడంబరతకు నిలువెత్తు ప్రతీక



అని అన్నారు. అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ సాధారణ జీవన విధానాన్ని కొనసాగిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.దేశంలో కష్టకాలంలో ప్రజలను, సైనికులను, రైతులను ప్రోత్సహిస్తూ శాస్త్రి ఇచ్చిన జై జవాన్.జై కిసాన్ నినాదం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని కౌన్సిలర్ పేర్కొన్నారు. దేశ సరిహద్దులను కాపాడే జవాన్లతో పాటు దేశానికి అన్నం పెట్టే రైతుల సేవలను సమానంగా గౌరవించిన గొప్ప నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు. ప్రస్తుత తరంలోని యువత శాస్త్రి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తి, ప్రజాసేవ వంటి విలువలను జీవితంలో ఆచరించాలని ఆమె పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ లాల్ బహదూర్ శాస్త్రి గారికి ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు బానోతు సోమయ్య, బానోతు సంతోష్, మన్సూర్, వల్లమ్డాసు రాము, జగదీశ్, సాంబయ్య, సతీష్ నాయక్ , బానోతు అనూషా, బానోతు జ్యోతి, ధనమ్మ, లలిత, పావని, రమా, రంజిత్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6 న ఓయూలో మీాఖీ ప్రతినిధుల జాతీయ సదస్సు

**- యాదాద్రి భువనగిరి జిల్లా లోని విద్యార్థిని, విద్యార్థులు పెద్దఎత్తున ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా కేంద్రం నుండి భారీగా తరలి రావాలి ఎమ్మార్పియస్, ఎమ్మెస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ**

**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్(2 అక్టోబర్ 2026)** భువనగిరి పట్టణంలో ని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో ఎమ్మార్పియస్,ఎమ్మెస్పీ, మాదిగ విద్యార్థి సమాఖ్య యం ఎస్ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి నూతన మండల అధ్యక్షులు,అధికారప్రతినిదులు, ప్రధాన కార్యదర్శుల సమావేశం శుక్రవారం ఎమ్మార్పియస్ మాజీ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్,ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వీాూా ఉద్యమానికి అనుబంధంగా మీాఖీ అనేక పోరాటాలు చేపట్టి జాతికి శక్తిగా నిలిచిందని అన్నారు.దేశంలో సుదీర్ఘ కాలంగా సామాజిక విద్యార్థి సంఘంగా నిలిచిన చరిత్ర ఒక్క మీాఖీ కు మాత్రమే దక్కుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం ద్వారా గత విద్యా సంవత్సరం మరియు ఈ విద్యా సంవత్సరం మాదిగ విద్యార్థులకు గణనీయమైన అవకాశాలు దక్కాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు పొందిన మాదిగ విద్యార్థులంతా జాతి భవిష్యతు కోసం మీాఖీ లో చేరి పోరాటం చేయాలని అన్నారు.అలాగే విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల మాదిగలతో పాటు అన్ని వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కూడా మీాఖీ భవిష్యత్తులో పోరాటం చేసి అన్ని వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు.అందుకోసమే అక్టోబర్ 6 న ఓయూలో మీాఖీ ప్రతినిధుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సు ముఖ్య అతిథిగా వీాూా వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని అన్ని గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు , జిల్లా కేంద్రం నుండి పెద్ద ఎత్తున మాదిగ విద్యార్థినీ, విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజా పాలన , ప్రజాస్వామ్యబద్ధ



పాలన అని చెప్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓయూలో జరిగే మీాఖీ సదస్సుకు ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా ఉంటుందని విశ్వసిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశం లో ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,సీనియర్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎంఎస్పీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పియస్ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు దండోరా మల్లేష్ మాదిగ,ఎమ్మార్పియస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ మాజీ జిల్లా కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, భువనగిరి పట్టణ ఎమ్మార్పియస్ అధ్యక్షులు అందే సాయికృష్ణ మాదిగ, వివిధ మండలాల ఎమ్మార్పియస్, ఎంఎస్పీ,మాదిగ విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు,అధికార ప్రతినిధులు,మండల ప్రధాన కార్యదర్శులు సుర్పంగ కుమార్ మాదిగ, కోట ఉపేందర్ మాదిగ, బీబీనగరం లక్ష్మణ్ మాదిగ, పూలేపాక విజయ్ మాదిగ, పొట్ట వెంకటేష్ మాదిగ, మద్దూరి నర్సింగ్ రావ్ మాదిగ, కందుల నర్సింగ్ రావ్ మాదిగ, తిప్పరపు మల్లేష్ మాదిగ, చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ,మామిడి అనిల్ మాదిగ, జిట్టా యాదగిరి మాదిగ, పోచంపల్లి యాదగిరి మాదిగ, మీసాల నర్సింహ్మా మాదిగ, గురుకు యాదగిరి మాదిగ, కొంపల్లి పరుష రామ్ మాదిగ,కోయ బాలరాజు మాదిగ, ఇంజ బాలరాజు మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, బొమ్మలరామారం సాయి మాదిగ,బస్వయ్య మాదిగ,గణపక నవీన్ మాదిగ, జిట్టా శ్రీనివాస్ మాదిగ, ఇంజ వరుణ్ మాదిగ, మైలారం సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# హాలీవుడ్ రేంజ్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'.. గూస్‌బంప్స్ తెప్పించే మూడు యాక్షన్ బ్లాక్స్!

టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'డ్రాగన్'. యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ప్రశాంత్ నీల్ సినిమాలంటేనే విజువల్ వండర్స్, ఎమోషనల్ డెప్త్ మరియు గూస్‌బంప్స్ తెప్పించే యాక్షన్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. అయితే ఈసారి 'డ్రాగన్' కోసం నీల్ ఆ అంచనాలకు మించి రెట్టింపు స్థాయిలో యాక్షన్ ప్లాన్ చేసినట్లు సమాచారం. కేవలం సాధారణ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లా కాకుండా, హాలీవుడ్ స్థాయి సాంకేతిక విలువలతో విజువల్ విందుగా ఈ చిత్రాన్ని మలచడానికి చిత్ర యూనిట్ చాలా శ్రమిస్తోంది. ముఖ్యంగా సినిమాలో ప్రత్యేకంగా డిజైన్ చేసిన మూడు భారీ యాక్షన్ బ్లాక్స్ ఈ చిత్రానికి ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. ప్రతి ఫైట్ సీక్వెన్స్‌కు బలమైన భావోద్వేగ నేపథ్యం ఉండేలా ప్రశాంత్ నీల్ ఈ సన్నివేశాలను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సినిమా ప్రారంభంలో వచ్చే జైల్ ఫైట్ గురించి ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ చర్చ నడుస్తోంది. అత్యంత క్లిష్టమైన సెట్టింగుల మధ్య, భారీ హంగులతో తెరకెక్కించిన ఈ సీక్వెన్స్ ప్రేక్షకులను సీట్లలో కదలకుండా కట్టిపడేయడం ఖాయమని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఇక చిత్రంలోనే అత్యంత శక్తివంతమైన ఎపిసోడ్‌గా కాళీమాత ప్రాంగణం ఫైట్ నిలవబోతోంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్, ఆర్ట్ డిపార్ట్‌మెంట్ సృష్టించిన మ్యాజిక్ ఈ ఫైట్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లనున్నాయి. కాళీమాత ప్రాంగణం నేపథ్యంలో వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్ మాస్ అండ్ రౌద్ర రూపం థియేటర్లలో ప్రేక్షకులకు పూనకాలు తెప్పించడం పక్కా. అలాగే ఈ మూడు యాక్షన్ బ్లాక్స్‌లో అత్యంత క్రూరమైన మరియు భావోద్వేగంతో కూడిన బ్లడ్ ఫైట్ ఎపిసోడ్ సినిమాకే అసలైన హైలైట్‌గా నిలవబోతున్నట్లు సమాచారం. ఇది సాధారణ పోరాటంలా కాకుండా ఒక సర్వైవల్ వార్ లా సాగుతుంది. ప్రశాంత్ నీల్ తనదైన శైలిలో రక్తపుటేరులు పారేలా, ప్రతి ఫ్రేమ్‌లోనూ ఇంటెన్సిటీ మిస్ కాకుండా దీన్ని రూపొందించారు. ఈ మూడు భారీ యాక్షన్ బ్లాక్‌లు సినిమా రన్‌టైమ్‌లో కీలక మలుపులుగా నిలుస్తూ, కథను పరుగులు పెట్టించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని సమాచారం. వెండితెరపై ఈ విజువల్ వండర్‌ను చూస్తున్నప్పుడు ప్రేక్షకులు మైమరచిపోవడం ఖాయమనే మాట బాక్సాఫీస్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.






# బాక్సాఫీస్ వద్ద దసరా పోరు.. 'ది ప్యారడైజ్' బాటలో 'రణబాలి'!

సినిమా రంగంలో బాక్సాఫీస్ లెక్కలు ఎప్పుడూ మారుతాయన్న సంగతి తెలిసిందే. ఒక సినిమా సాధించిన విజయాలు లేదా రికార్డులు తదుపరి సినిమాలకు ఒక బెంచ్‌మార్క్‌గా మారుతుంటాయి. తాజాగా నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన 'ది ప్యారడైజ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌లను నమోదు చేసి సంచలనం సృష్టించింది. ఈ సినిమాకు ఒక వైపు నుంచి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, కేవలం నాలుగు రోజుల్లోనే ఈ సినిమా రూ. 155 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు యూనిట్ వర్గాలు వెల్లడించాయి. ఇక నాని కెరీర్‌లో ఇటువంటి భారీ వసూళ్లు సాధించడం ఆయన స్టార్‌డమ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లినట్లు ట్రేడ్ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో అదే బాక్సాఫీస్ సెంటిమెంట్‌ను రిపీట్ చేయడానికి టాలీవుడ్ మరో భారీ చిత్రంతో సిద్ధమవుతోంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. స్వాతంత్ర్య ఉద్యమ నేపథ్యంలో, ఆ కాలంలోని కరువు పరిస్థితుల సృష్టితో పాటు ఒక సరికొత్త ఆత్మకథాత్మక లేదా మిస్టరీ అంశంతో ఈ సినిమా రూపొందుతున్నట్లు సమాచారం. దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం అత్యంత భారీ ఎత్తున విడుదలకు ముస్తాబవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్లు, డాక్యుమెంటరీ సిరీస్ వీడియోలు మరియు పోస్టర్లు ఈ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. 'ది ప్యారడైజ్' సినిమాకు ఏ విధంగానైతే బలమైన పాజిటివ్ బజ్ క్రియేట్ అయిందో, 'రణబాలి' విషయంలోనూ మేకర్స్ అదే వ్యూహంతో విజయవంతమయ్యారు. ఈ చిత్ర దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ గత చిత్రాలైన 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' విభిన్న కథాంశాలతో ప్రేక్షకులను అలరించాయి. ఆయన నుంచి వస్తున్న మరో పీరియాడికల్ డ్రామాపై భారీ అంచనాలు ఉండటంలో ఆశ్చర్యం లేదు. మరోవైపు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంట తెరపై కనిపించనుండటం, ముఖ్యంగా వీరిద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి 'యూ/ఏ' (ఖ/ూ) సర్టిఫికెట్ లభిస్తే, ఫ్యామిలీ ఆడియన్స్ కూడా పెద్ద ఎత్తున థియేటర్లకు క్యూ కట్టే అవకాశం ఉంది. దసరా సెలవుల జోరుతో 'రణబాలి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి. ఇక త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌తో ప్రస్తుత హైప్ మరింత రెట్టింపు కావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎదురుచూపులకు తెర.. 'హనుమాన్ అంశ్' తెలుగు రిలీజ్ డేట్ ఫిక్స్!




కేవలం రూ. 1.8 కోట్ల చిన్న బడ్జెట్‌తో తెరకెక్కి ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిత్రం 'హనుమాన్ అంశ్'. ఈ సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అనౌన్స్‌మెంట్ అయితే చేశారు కానీ ఇప్పటివరకు ఎటువంటి అప్‌డేట్ లేదు. అయితే తాజాగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని తెలుగులో అక్టోబర్ 9న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి ఈ సినిమా తెలుగు వెర్షన్ సెప్టెంబర్ 18నే విడుదల కావాల్సి ఉంది. అయితే త్రివిక్రమ్ శ్రీనాథ్ తన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బేనర్ ద్వారా ఈ రిలీజ్ నుండి తప్పుకోవడం, హైదరాబాద్‌లో జరగాల్సిన తెలుగు టీజర్ లాంచ్ ఈవెంట్ రద్దు కావడంతో ఈ సినిమా తెలుగు విడుదల కొద్ది రోజులు వాయిదా పడింది. తాజాగా హోంబలే ఫిలింస్ రంగంలోకి దిగి తెలుగు రిలీజ్ బాధ్యతలను తీసుకుంది. విశాల్ చతుర్వేది దర్శకత్వంలో నీమ్ కరోలి బాబా జీవిత చరిత్ర ఆధారంగా ఆధ్యాత్మిక డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం, ఇప్పటికే రూ. 400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. శోభినావ్ సత్య నేమ్ కరోలి బాబా పాత్రలో నటించిన ఈ డివైన్ డ్రామా అక్టోబర్ 9న తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.

# మోహన్‌లాల్‌తో నటించడం ఆశీర్వాదం.. భాగ్యశ్రీ బోర్సే ఎమోషనల్ పోస్ట్ వైరల్



టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న నటి భాగ్యశ్రీ బోర్సే ఇప్పుడు మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఆపరేషన్ గంగా' సినిమాతో ఆమె మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. తాజాగా మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేసిన భాగ్యశ్రీ.. ఆయనతో కలిసి పనిచేస్తున్న అనుభవాన్ని వివరిస్తూ రాసిన మాటలు ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మోహన్‌లాల్‌తో కలిసి నటించడం తనకు ఆశీర్వాదంగా భావిస్తున్నానని భాగ్యశ్రీ పేర్కొన్నారు. షూటింగ్‌లో ప్రతి రోజూ ఆయన నుంచి ఎంతో నేర్చుకుంటున్నానని, ఆయన చూపు ద్వారా సినిమాను మరో కోణంలో చూడగలుగుతున్నానని తెలిపారు. మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఫొటోను పంచుకున్న భాగ్యశ్రీ.. ఆయనపై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. మోహన్‌లాల్‌కు సహనటిగా ఉండటం తనకు ఒక ఆశీర్వాదంలా అనిపిస్తోందని తెలిపారు.ప్రతి రోజు షూటింగ్‌లో ఆయనను చూస్తూ సినిమాను ఎలా చూడాలో నేర్చుకుంటున్నానని, ఆయనలో ఉన్న ప్రతిభ నిజంగా అద్భుతమని ప్రశంసించారు. ఒక సీనియర్ నటుడితో కలిసి పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని ఆమె పేర్కొన్నారు. భాగ్యశ్రీ చేసిన ఈ పోస్టు మోహన్‌లాల్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. కొత్త నటి తన సహనటుడైన మోహన్‌లాల్ గురించి ఇంత ఆప్యాయంగా, గౌరవంగా మాట్లాడటంపై అభిమానులు స్పందిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే 'ఆపరేషన్ గంగా' సినిమాతో మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంలో ఆమె మోహన్‌లాల్‌తో కలిసి నటిస్తున్నారు. తెలుగులో ఇప్పటికే సినిమాలు చేసిన భాగ్యశ్రీకి ఈ చిత్రం మరో ముఖ్యమైన అవకాశం అని చెప్పొచ్చు. విష్ణు మోహన్ దర్శకత్వం వహిస్తున్న 'ఆపరేషన్ గంగా' సినిమాకు సంబంధించిన జార్జియా షెడ్యూల్ తాజాగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో మోహన్‌లాల్, భాగ్యశ్రీ బోర్సేతో పాటు బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కూడా షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం. ఈ సినిమా 2022లో రష్యా--ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి భారత ప్రభుత్వం చేపట్టిన తరలింపు కార్యక్రమం నేపథ్యంలో తెరకెక్కుతోంది.ఆ సమయంలో వేలాది మంది భారతీయులు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా భారత్‌కు తీసుకురావడానికి చేపట్టిన భారీ తరలింపు చర్యలే ఈ సినిమాకు ప్రధాన నేపథ్యంగా నిలవనున్నాయి.

PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PUBLICATIONS. AT M/S SMIL YS ONLINE H.NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500 O70 AND PUBLISHED AT VIPLAV MEDIA PUBLICATIONS. H.NO : 18-7-496 KANDIKAL GATE, UPPUGUDA, HYDERABAD, TELANGANA - 500 053. CEO & CHIEF EDITOR VANGA NAGARAJ REDDY (RAJU), EDITOR VANGA VIPLAV TEJA. PRGI : TGBIL/26/A2289. PHONE NO: +9184990 94183, +9193945 17067